THE ANDHRA PATRIKA, MADRAS

ఆంధ్రపత్రిక

6 పేజీలు వె

Regd No. M. 1118 సంపుటం 40. సంచిక 208 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారము

తూర్పుగోదావరిజిల్లాలో వరదదెబ్బతిన్న రోడ్లు: మరమ్మతులకు ప్రభుత్వ సహాయం
—6 వ పేజీ

ఆంధ్రరాష్ట్రి సర్వతోముఖ ప్రజల సహకారం: గవ

'ఆంధ్రరాష్ట్రానికి రాజమహేంద్రవరం వైజ్ఞానిక రాజధాని

గవర్నర్ త్రివేదీ అభిభాషణ

వివిధ ప్రజాసంస్థల సందర్శనం

ఆంధ్ర మంత్రివర్గ ద్వితీయ సమావేశం

కర్నూలు, అక్టోబరు 29 ఆంధ్రమంత్రివర్గ సమావేశం నవంబరు 3 న జరుగుతుందని తెలిసింది ఇది మంత్రివర్గం ద్వితీయ సమావేశం

ఆంధ్రలో ఆహార మండలాల విభాగాలు

కర్నూలు, అక్టోబరు 29 ముద్రాస రాష్ట్రి విభజన కారణంగా, ముద్రాస రెవిన్యూ బోర్డు యాజమాన్యంలోని ఆహారమండలం (సర్కిల్) సెప్టెంబరు 30 వ తేదినుంచి రద్దు చేయబడినది ఆతేదీనుంచి ఆంధ్ర ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరు చెరువుల మరమ్మతు కార్యక్రమాలు చూస్తారని నేడు వెలువడిన ఆంధ్రప్రభుత్వ గెజెట్ వెల్లడించింది కాగా, వివిధ ఆహారోత్పత్తి విభాగాలు, ఉపమండలాలు ఆయా ప్రాంతాలలోని పబ్లిక్ వర్క్సుశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చూస్తారు.

నవ్యాంధ్ర అభ్యుదయానికి అవిరళ కృషి అవసరమని ఉద్బోధ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

రాజమండ్రి, అక్టోబరు 29 "కాలం అనవసరంగా వృధాచేయకండి, రాష్ట్రాభ్యున్నతికి కష్టించి, పనిచెయ్యండి." అని ఆంధ్రరాష్ట్రి గవర్నర్ శ్రీ సి. ఎమ్. త్రివేదీగారు తొర్రి గడ్డ గ్రామస్థులకు నేడు హితవు చెప్పారు.

గవర్నరు దంపతులు తమ అధికారబృందంతో తొర్రి గడ్డవద్ద గోదావరికి పడ్డ గండ్లు తనిఖీ చెయ్యడానికి నేడు ధవళేశ్వరం నుంచి వెళ్లారు.

నిన్న ఇవాళ గవర్నరు త్రివేదీగారు ఈ తనిఖీకి వెళ్లేటప్పుడు ప్రజలు బారులు తీరి నిలుచొని అతి వుత్సాహభరితమైన స్వాగతం చెప్పారు. ధవళేశ్వరం నుంచి రాజమండ్రి, కాటేరు, తొర్రేడులకు వెళ్లే మార్గాలలో ప్రజలు గవర్నరు దంపతులను అభినందించారు రాజమహేంద్రవరంలోని వివిధ ప్రజాసంస్థలను శ్రీ త్రివేదీ సందర్శించారు. ఈపట్టణం ఆంధ్రరాష్ట్రానికి వైజ్ఞానికరాజధానిఅనివర్ణించారు.



ఇటీవల ఆంధ్ర గవర్నరు సి. ఎమ్ త్రివేదీగారు తూర్పు గోదావరి పర్యటనలో కోరింగ బిలండ్ ప్రాజెక్టు స్లైస్ పద్ధతిని పరిశీలిస్తున్న ఫొటో.



కోరింగ బిలండ్ ప్రాజెక్టు కాలువకు పడిన గండ్లను చూస్తున్న ఆంధ్ర గవర్నరు సి ఎమ్ త్రివేదీ దంపతులు

'రైళ్లలో టిక్కెట్లులేని ప్రయాణాలను అరికట్టాలి'

రైల్వేశాఖకు ప్రయాణీకుల సలహాసంఘ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 28: టిక్కెటు లేని ప్రయాణాలను అరికట్టడానికి, రైల్వేలలో యాదకుల బాధను నివారించడానికి తగిన చర్యలుతీసుకోవాలని రైల్వే ప్రయాణీకుల సమాలోచన సంఘం రైల్వేశాఖవారిని కోరింది

టిక్కెట్లులేకుండా ప్రయాణం చేయడంవల్ల శాఖకి విశేషనష్టం కలుగుతున్నందుకు సభ్యులు ఆందోళన వెల్లడించారు టిక్కెట్లను పరీక్షించే పాటు మరుద్దులుగాను, న్యాయపీఠంగాను వుండేటట్లు చూడాలని, ఈఅక్రమాన్ని నివారించడంలో ప్రజల తోడ్పాటు పుచ్చుకోవాలని సభ్యులు కోరారు తక్కు సమయంలో టిక్కెట్లు పరీక్షించాలి టిక్కెట్టును పరీక్షించే పిల్లందిని కోశలధికారం ప్రాంతీయ రైల్వే ప్రయాణీకులసంఘ సభ్యులకు యివ్వాలని సభ్యులు సూచించారు.

యాదకులబాధను తొలగించడంలో యిబ్బందులు వున్నాయని సభ్యులు గుర్తించారు. యాదకులయెడల ప్రజలు చూపుతున్న సానుభూతివల్ల తగినమన్య పరిష్కారం మరింతకష్టమవుతున్నదని సభ్యులు చెప్పుతూ పోలీసులు సమర్థమైన చర్య తీసుకుంటేనే గాని చెప్పలేక తగ్గ ఫలితాలు కలగవని అభిప్రాయపడ్డారు

తనిఖీని తొలగించే విషయమై రాష్ట్రీయ ప్రభుత్వాలు కంటికి చర్యలు తీసుకోవాలనీ, కాగితాలు చేయాలని, ఇతర చర్యలుకూడా తీసుకోవాలని కోరారు

న్యాయంజరు కాచీలు పడుపరకం పెట్టెలుగా వుండాలనీ శేర మరొక రకం పెట్టెలుగా వుండాలనీ అనే విషయాన్ని సభ్యులు విచారించారు. మూడు, ఇంటర్ తరగతి పెట్టెలు ఇటీవల ప్రవేశపెట్టబడినట్టివిగా వుండాలనీ, రెండవతరగతి పెట్టెలు 'కంపార్ట్ మెంటు రకానికి చెందినవిగా వుండాలని సభ్యులు సలహా ఇచ్చారు. ఎయిర్ కండిషను కాచీలు పడుపరకానికి చెందినవిగా వుండవచ్చునన్నారు.

దేశంలో పరిశ్రమ, వాణిజ్యం వృద్ధి పొందుతూ వుండడంవల్ల రైల్వేలు ఎక్కువ సరుకులను చేరవేయగలిగేటట్లు చేయడానికి రైల్వేశాఖ తగినచర్యలు తీసికోవాలని సభలో యిచ్చారు

రైల్వేలలో కలహాలకారణాలు సభ్యులు చెప్తున్న తినుబండారాలు సంతృప్తికరంగా లేవని, మంచి తినుబండారాలు సమయి అయ్యేటట్లు చూడాలని సభ్యులు తీర్మానించారు.

రైల్వేశాఖ స్వయంగా తినుబండారాలు సరఫరాచేసేవ్యవస్థే ప్రయాణీకులకు మంచి ఆహారం లభిస్తుందని కొందరు అన్నారు. కాని ఇతరులు ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. 'రైల్వే స్వయంగా తినుబండారాలు సప్లయి చేయడంవల్ల కొన్ని రైల్వేలలో చాలా నష్టమచ్చింది. రైల్వేశాఖ జాగ్రత్తవహించి, ఖచ్చితం-, వుండి కంట్రాక్టరులు ప్రయాణీకులకు మంచి ఆహారం సమయి చేసేటట్లు చూడాలి. పరిశుభ్రత అవాలన్న సప్లయి చేయని కాంట్రాక్టర్లపై కఠిన చర్య తీసుకోవాలి' అని వారు అన్నారు. చర్చలో చెలరేగిన వివిధ దృక్పథాలను విచారణలోనికి తీసుకొని రైల్వేశాఖమంత్రి తగు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు.

సెల్లూరుజిల్లాలో ట్రంకు రోడ్డుకు పెద్దగండ్లు

అతివృష్టివల్ల నష్టపడిన రైతులకు ధనసహాయం: కలెక్టర్ ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

సెల్లూరు, అక్టోబరు 27: ఇంతవరకు కురిసిన అధిక వర్షాలవల్ల ఇక్కడికి దూరాన వున్న గుత్తి తాలూకాలో కలకలికే తంతి సౌకర్యాలు తూర్పిగా చెడిపోయినవనీ, ఇంతవరకు యథాస్థితి కాలేదనీ, గూడూరు - మనుబోలుమధ్య ట్రంకు రోడ్డుమీద 8 నుంచి 12 అడుగుల లోతుకు పెద్దగోతులు పడినవనీ పొడలకూడు మార్గంద్వారా బస్సు సౌకర్యాలు ప్రస్తుతం పునర్వాటు చేయబడ్డాయనీ, గూడూరుపట్టణం కరం చేయబడుతూ కరంగా సింగరాయకొండ- కందుకూరులకు ధ్వ ప్రయాణ రోడ్డు పునర్నిర్మాణ కార్యక్రమం కేవలమే ఇంకా పూర్తి కాలేదనీ, ఇంతవరకు సరఫరా పునర్నిర్మాణ కార్యక్రమం కేవలమే ఇంకా పూర్తి కాలేదనీ, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గవర్నరుకు వివరించారు.

తాత్కాలిక ప్రయాణ సౌకర్యాలకు మరమ్మతులు జరిగినవి.

"గూడూరు మనుబోలు ప్రజాపనులకాలికి తట్టుకోలేక పెట్టు, తంతి తీగలు ఎక్కువ ప్రాణాలు కోల్పోయారు ఒక్కవ్యక్తి అదుర్దాలో తంతి తీగల మీద పడి ప్రయాణము చేశారు

"మొత్తం పెద్దవి, చిన్నవి కలిపి 98 చెరువులకు గండ్లుపడి పొలాలమీద ప్రవహించినవి. మరమ్మతులకు అధికారులు వెంటనే పనులు రైతులను కూడగట్టి గండ్లు పూడ్చుతున్నారు. అందువల్ల పొలాల్లో ఏర్పడ్డ గుంటల నింపేస్తారని గవర్నరు తిరిగి ప్రశ్నించగా కొంతకాలం పట్టుతుందని అధికారులు చెప్పారు. పంటలు అటువంటి పొరపాటు పైభూమిని సృష్టించి వుండవచ్చునని ఎన్నటికీ జరగదని త్రివేదీగారన్నారు

హైవేస్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు బుల్ డోజర్లతో అంటలు మిగతా భూమిలో ఎట్టుగా వుండేటట్లు సహాయం చేస్తామని జవాబు చెప్పారు బుల్ డోజర్లను అంటలలో వుపయోగిస్తే బదరంగావుండే గుంటలు ఏర్పడుతవనీ, ఆ భూములనుకూడా పంటలు పండేవిగా చెయ్యాలనడమే తన వుద్దేశమని గవర్నరు త్రివేదీగారన్నారు అంతట హైవేస్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు గవర్నరుగారి ఉత్తరవులను అమలుపరిచామన్నారు.

ఆ సందర్భంలో జరిగిన చర్చలో ప్రసంగిస్తూ కాలం వృధాచెయ్యవద్దు కాయకష్టంచేసి రాష్ట్రాన్ని సుసంపన్నంచెయ్యండి అని గవర్నరు తొర్రి గ్రామస్థులకు హితవుచెప్పారు

పురుషోత్తపట్టణం, తొర్రి గడ్డ పంపింగ్ ప్రాజెక్టులకు రోడ్డు వేసేపని ప్రారంభించడం ద్వారా వరదబాధితులకు పనులు కూడా కలుగుతుంది అధ్యక్షులు

గోదావరి వరదవల్ల రైతులకు సంభవించినష్టం వివరిస్తూ, వరదబాధిత సహాయకార్యక్రమాలకు డబ్బు మంజూరుచెయ్యమని అధ్యక్షులు తొర్రేడు గ్రామకాపురస్తులు మన్నెం కృష్ణారావుగారు గవర్నరుకొక విజ్ఞప్తి సమర్పించారు.

తూములకు రెండువైపులా గండ్లుపడడం ఎలా జరిగిందని గవర్నరు శ్రీ త్రివేదీగారు తొర్రిగడ్డలో అధికారులను విచారించారు

1878 లో ఈ తూములు వరదకు కొట్టుకుపోగా, తిరిగి నిర్మించబడినవనీ, ఇవి ఎప్పుడూ ప్రమాదానికి గురవుతు వున్నవనీ సూపరింటెండెంట్ ఇంజనీరు గవర్నరుకు వివరించారు.

ఆ తరువాత గండ్లు ఎలా పూడుతున్నారని గవర్నరడిగారు. ఏకైక ట్రంకు ప్రక్కన్న చేలలో మట్టి త్రవ్వగండ్లను పూడుస్తున్నారు. అందువల్ల పొలాల్లో ఏర్పడ్డ గుంటల నింపేస్తారని గవర్నరు తిరిగి ప్రశ్నించగా కొంతకాలం పట్టుతుందని అధికారులు చెప్పారు. ఆ తరువాత పనులు చేపడతామని గవర్నరు తిరిగి ప్రశ్నించారు. పంజాబులో అటువంటి పొరపాటు పైభూమిని సృష్టించి వుండవచ్చునని ఎన్నటికీ జరగదని త్రివేదీగారన్నారు

హైవేస్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు బుల్ డోజర్లతో అంటలు మిగతా భూమిలో ఎట్టుగా వుండేటట్లు సహాయం చేస్తామని జవాబు చెప్పారు బుల్ డోజర్లను అంటలలో వుపయోగిస్తే బదరంగావుండే గుంటలు ఏర్పడుతవనీ, ఆ భూములనుకూడా పంటలు పండేవిగా చెయ్యాలనడమే తన వుద్దేశమని గవర్నరు త్రివేదీగారన్నారు అంతట హైవేస్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు గవర్నరుగారి ఉత్తరవులను అమలుపరిచామన్నారు.

ఆ సందర్భంలో జరిగిన చర్చలో ప్రసంగిస్తూ కాలం వృధాచెయ్యవద్దు కాయకష్టంచేసి రాష్ట్రాన్ని సుసంపన్నంచెయ్యండి అని గవర్నరు తొర్రి గ్రామస్థులకు హితవుచెప్పారు

పురుషోత్తపట్టణం, తొర్రి గడ్డ పంపింగ్ ప్రాజెక్టులకు రోడ్డు వేసేపని ప్రారంభించడం ద్వారా వరదబాధితులకు పనులు కూడా కలుగుతుంది అధ్యక్షులు

(3 వ పేజీ చూడుడు)

కొరియాలో అమెరికా సేనల ఉనికికి ప్రతిఘటన

కమ్యూనిస్టు సభ్యుని స్పష్టీకరణ: ఏకీభావం

తుదరక పాన్‌ముంజాన్ చర్చల వాయిదా

పాన్‌ముంజాన్, అక్టోబరు 28: కొరియా రాజకీయ సమావేశపు ఏర్పాట్లకై నేడిక్కడ ప్రారంభం కావలసిన సంప్రదింపులు దక్షిణ కొరియాంశాల మీదనే ఒప్పందం తుదరకపోవడం మరి పాయదాపడ్డవి

ఈ వేళ చర్చలో ఉత్తర కొరియన్ ప్రతినిధి కీసాక్ బోక్ ఒక ప్రధానాంశాన్ని బయటికి తెచ్చారు. కొరియా రాజకీయ సమావేశంయొక్క లక్ష్యం కొరియాలోని విదేశీయులను ఉపసంహరించడమే కనుక తన ప్రకటనలో చెప్పుతూ, అదేసమయంలో అమెరికా సేనలు అక్కడ ఉండేందుకు అవకాశం ఇస్తున్నవని ఆరోపించారు. ఈ పద్ధతి తిరుపతం సహించదని స్పష్టపరిచారు తరవాత ఈ మనుష్య కొరియా రాజకీయ సమావేశంలో చాలా ప్రాధాన్యత వహించవచ్చునని భావించబడుతున్నది

తాను చేసిన అతి పలుకుల సూచనలో—తటస్థ ఆసియా దేశాలు కూడా పాల్గొనాలన్న సూచనను మిత్రరాజ్యాలు అంగీకరించకపోతే, సంప్రదింపులు నిష్ప్రయోజనమనీ, అసలు రాజకీయ సమావేశమే జరక్క పోవచ్చునని కీసాక్ బోక్ అన్నారు

తటస్థరాజ్యాలు పాల్గొనటం వల్ల అర్థంలేనివాదం పెరగటం తప్ప ప్రయోజనం ఉండదని అమెరికన్ ప్రతినిధి డీన్ విన్న చేసిన జవాబిచ్చారు, మనిషే తటస్థరాజ్యమయిన రష్యా పాల్గొనటానికి అంగీకరించిందని ఉదహరించారు

సింగ్మన్ రీలో అమెరికన్ సర్వసేనాని చర్చలు

ఈ వేళ అమెరికన్ భూసైన్య సర్వసేనాని జనరల్ రిడ్జ్‌వే (దక్షిణ కొరియాలో మిత్ర సర్వసేనాని) ఈ వేళ సేవుల్‌లో సింగర్మన్ రీతో సంప్రదింపులు జరిపారు.

కైదీల శిబిరాల్లో ఘర్షణలు

ఇప్పటికి కొరియా యుద్ధ కైదీల శిబిరాల్లో 18 మంది చనిపోయినట్లు

(3 వ పేజీ చూడుడు)

'ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ డిటెన్షన్ సిగ్గుచేటు'

పాక్ పరిషత్తులో తూర్పుబెంగాల్ సభ్యునినిరసన

కరాచీ, అక్టోబరు 29: "ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ని నిరంతరంగా డిటెన్షన్లో వుంచడం సిగ్గుచేటు, అవమానం" అని పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తులో నేడు తూర్పు బెంగాల్ ప్రతినిధి డి ఎన్ దత్తా అన్నారు.

ప్రభుత్వవిధానాలకు సంబంధించిన ఆదేశసూత్రాలలో విచారణ లేకుండా డిటెన్షన్ చేయరాదనేది చేర్చాలని కాంగ్రెసు సభ్యులు చేసిన సూచనపై మాట్లాడుతూ ఆయన ఆమాట అన్నారు గఫార్ ఖాన్ స్వదేశీస్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాపురుషుడ్ని ఏవిధ మైనా గౌరవించదగినట్టి వ్యక్తి ఆయన ఆయనపై ఎటి వేరారోపణా జరగలేదు ఆయన స్వరాష్ట్రి శాంతిభద్రతలతో సుఖంగావుంది ముస్లింలీగులో చేరక, స్వతంత్రంగా ప్రజాపార్టీ ఏర్పరిచాడనే ఆయనను డిటెన్షన్లో వుంచారు ఆయనపై కారణం కనుగొనటం బంలోని వారిని కూడా డిటెన్షన్లో వుంచారు. అని దత్తా అన్నారు.

దీనికి ముందు పరిషత్తువారు, తూర్పు రాజ్యాంగం అమలు అయినదిలగాయతు 15 ఏండ్లలోగా ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్యను అమలుజరపాలన్న అంశాన్ని ఈ సూత్రాలలో చేర్చాలని కాంగ్రెసుపార్టీ నాయకుడు చటోపాధ్యాయ దేశవిధి జనకుముందులేకలేదనీ పద్యాలతిపిద్దాంతాన్ని మరచిపోవాలని పరిషత్తుకు విజ్ఞప్తి చేశారు ఆజాద్ పాకిస్తాన్‌పార్టీకి చెందిన మియాఇఫ్తికారుద్దీన్ పాక్ ప్రభుత్వం వర్ణ రాష్ట్రి విభేదాలను తరిమివేసేందుకు కాకప్రోత్సహిస్తోందన్నారు.

పాకిస్తాన్ మొత్త సభలో 14, ఎనుక సభలో 14, ఎనుక సభలో 2 స్థానాలు స్త్రీలకు ప్రత్యేకించడానికి అధికారంలో వున్న ముస్లింలీగు పార్టీ నేడు నిర్ణయించింది

తుంగభద్ర, మాచ్ ఖండ్ ప్రాజెక్టుల నిర్మాణంతో సమృద్ధిగా విద్యుచ్ఛక్తి

ఆంధ్రాచీఫ్ ఇంజనీరుగారి ప్రకటన

మద్రాసు, అక్టోబరు 29: "మద్రాసాంధ్ర రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వ్యాప్తికి మా పర్యవేక్షకులను నియోగించి, వ్యవసాయ, పారిశ్రామిక, రంగాల్లోను, ఇతర రంగాలలోను పర్యవేక్షణ ముఖ్యమైన విధానాన్ని కలిగించడానికి యత్నిస్తాము తుంగభద్ర, మాచ్‌ఖండ్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయితే ఆంధ్ర దేశంలో విద్యుచ్ఛక్తి వ్యాప్తి బాగా జరుగగలదు" అని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు బులుసు రామారావుగారు ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీ రామారావుగారు ఇట్లా అన్నారు: "విద్యుచ్ఛక్తి నిమిత్తం ఆంధ్ర రాష్ట్రం అయిదు మండలాలుగా ఉన్నది హిందూపురం ప్రాంతం (పరిషరా కోగ్ నుంచి), చిత్తూరు ప్రాంతం (పరిషరా మెటూరునుంచి), నుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతం, నెల్లూరు ప్రాంతం, మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ప్రాంతము, మాచ్‌ఖండ్ ప్రాంతం శ్రీశైలంనుంచి ఒంగోలు వరకు విస్తరించి ఉన్నది విశాఖపట్నం, కొచ్చవాడలలో రెండు స్టీమ్ స్టేషన్లు, రాజమండ్రి, కాకినాడ, శ్రీకాకుళములలో డీజిల్ స్టేషన్లు ఉన్నవి నెల్లూరులో స్టీమ్ స్టేషను ఉన్నది

"మైసూరులోని కోగ్ జలపాత విద్యుచ్ఛక్తి పాలక్కాడ్ ప్రాంతంనుంచి కేరళలోకాట్ల వరకు సుమారు 50 మైళ్ళ రాష్ట్రంలో సరఫరా చేస్తున్నారు ఇప్పుడు అందులో 7 తాలూకాలు మైసూరులో విలీనమైనవి ఆ తాలూకాల వినియోగం పోను మిగతాది సుమారు వినియోగ మవుతోంది మైసూరు కోగ్ జలపాత విద్యుచ్ఛక్తి, మెట్టూరుల విద్యుచ్ఛక్తి మనకు వినియోగ మయ్యేందుకు ఆయా ప్రాంతాలలో ఒప్పందాలు చేసుకోవలసి ఉంది అది క్రమంగా జరగగలదు."

మాచ్‌ఖండ్‌కు ప్రయాణం

మద్రాసు, అక్టోబరు 29: ఆంధ్ర రాష్ట్ర విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు నవంబరు 7 వ తేదీ ప్రాంతాలు మాచ్‌ఖండ్ పవర్ హౌస్ అక్కడివారితో స్థాయ మూడు రోజులు పరిశీలిస్తారు.

విజయవాడలో ఆర్. ఎమ్. ఎస్. డివిజన్

నవంబరు 1 నుంచి ప్రారంభం

కర్నూలు, అక్టోబరు 29: విజయవాడలో రైల్వే మెయిల్ సర్వీసు డివిజన్ నవంబరు 1 నుంచి ప్రారంభించబడుతుందని యిదట తెలిసినది

తంతితపాలాశాఖ ఆంధ్ర సర్కిల్ కర్నూలులో తెరువబడినది ప్రస్తుతం తంతితపాలాశాఖ డైరెక్టరు, ఒకడిప్యూటీడైరెక్టరు, నియమించబడినారు. త్వరలో ఒక సర్వపవర్ అసిస్టెంటు యింజనీరుకూడ నియమించబడతారు.

డైరెక్టరుగా మేజరు హెచ్. రాఘవగారు, డిప్యూటీ డైరెక్టరుగా కాప్టెన్ రహీముద్దీన్ అహమ్మదుగారు నియమించబడ్డారు.

సర్కిల్‌లో అన్నిటికి 40 మంది సబార్డినేటు ఉద్యోగులు చేరినారు. వీరిలో ఎక్కువమంది మద్రాసునుంచి వచ్చినవారు మరొక 60 మందికూడా త్వరలో చేరగలరు. (పి. టి ఐ)

యోచించి చూడండి! చాలలేదువేదని తెలియును

☆ బహుమానము 255 ☆

20×14 వైజ చిత్రములు ప్రతి ఒకటికి అణాలు ఎనిమిదణాలకు ఒక చిత్రమును వొందిన ఉచితముగ ఒక కూపన్ను దొరకును.

ఉచిత కూపన్లకు బహుమతులు 255

ముగింపు తేదీ: 12-11-1953 ★ తిరుపు తేదీ: 27-11-53

మొదట బహుమతి హిల్‌మన్ (యిక్కు) కార్

నజీరు వివరములకు: ఇండియా పిక్చర్స్ 34, కోదండరామ బెంగళూరు.4.

... జి ... గా ... స్తే విపరమంగా గ్రాయండి.

పెడ్యూల్డ్ తెగలవారికి విద్యార్థి వేతనాలు: ఢిల్లీ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 28: 1953-54 లో షెడ్యూల్డు వర్గాలకు షెడ్యూల్డు జాతులకు, వెనుకబడివున్న సంఘాలకు చెందివున్న ఉన్నతవిద్యార్థులకు 10 వేల విద్యార్థి వేతనాలు యివ్వాలని 'స్కాలర్‌షిప్ బోర్డువారు' యిచ్చిన సలహాను భారత ప్రభుత్వంవారు ఆమోదించారు

వెట్రిక్యులేషను ప్యాసయి, భారతదేశంలో ప్రతిరగతులలో చదివేవారు ఈ విద్యార్థివేతనాలకు అర్హులై వుంటారని భారతప్రభుత్వ విద్యాశాఖవారు ప్రకటిస్తున్నారు

గత సంవత్సరం మంజూరుచేయబడిన వాటాను 3,700 విద్యార్థివేతనాలకుగాను ఈ సంవత్సరం వేయివున్నాయి విద్యార్థివేతనాలకుగాను భారతు 14 లక్షల అన్నుమతులకు

యలమంచిలి తాలూకాలో వర్షం

యలమంచిలి, అక్టోబరు 27 యలమంచిలి తాలూకాలో గత రెండు దినముల నుండి ఇడివ వర్షము 18 గుర్కులు తాలూకాలో ప్రవహించు కారద, వరహా, కొండవ, వరులు పొంగుతూ తూలుగా ప్రవహించు చున్నవి.

ం
ర్షం
-
వారం
34.0 తర్యం

ఆంధ్రపత్రిక

ఉదయమే యిచ్చటంతిక సమస్త
యత్రియమ్ మన మనుజుడు కగిన జా
తీయతకు నవనీయమనిని పరాయణము
పరమధర్మపరమము కెంగ-(శుభోదయము)

శ్రీ విజయనామ సంవత్సర ఆశ్వయుజ బహుళ అష్టమి
శుక్రవారం

ఆంధ్రలో పరిశ్రమలు

ఆంధ్రదేశంలో పారిశ్రామిక అభివృద్ధికి అంత అవకాశం లేదేమో అన్న అనుమానాన్ని గవర్నరు శ్రీ త్రివేదీగారు పెల్లడించారు. పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి ముఖ్యంగా కావలసినవి పెట్టుబడి, యంత్రాలు, ముడి పదార్థాలు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఇవన్నీ కొరగిన పరిశ్రమలు పెక్కిర, సిమెంటు, మైకా మాత్రమే కుటీర పరిశ్రమలు అసంఖ్యాకంగా వున్నవి జాబితాలో ముఖ్యమైనది చేనేత, కొండపల్లి బొమ్మలు, బలకలు, బలపాలు, తివాచీలు, గాజులు, మొదలైన కుటీర పరిశ్రమలు రాష్ట్రమంతటా వున్నవి వీటికి తగిన ప్రోత్సాహంవుంటే పారిశ్రామికంగా కూడా ఆంధ్రదేశం అభివృద్ధి అవుతగిలదు

అయితే మన రాష్ట్రంలో అభివృద్ధి కలిగే ముడిపదార్థాలు ఏమిటో ముందు తెలుసుకుంటే గాని, ఏ పరిశ్రమలను స్థాపించ కలిగినా నిర్ణయించుకోలేము గూడూరులో ప్రభుత్వ అధ్వర్యాన పింగాణీ పరిశ్రమ తృప్తికరంగానే సాగుతూ వున్నది ఆ పరిశ్రమలు వృద్ధిపరచడానికి గలఅవకాశాలనుపరిశీలించాలి రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో ఈ పరిశ్రమను స్థాపించడానికి గల అవకాశాలను పరిశీలించవచ్చును

ఇదే విధంగా మార్కాపురం ప్రాంతంలో పలకల పరిశ్రమను అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించవచ్చును. ఈ పరిశ్రమకు రక్షణ కల్పించే విషయమై ఇదివరకు టారిఫ్ బోర్డు విచారణ కూడా జరిపింది

ఆంధ్రదేశ ఖనిజ సంపదను గురించి భూగర్భ శాస్త్రశాఖ వారు పరిశోధనలు జరుప గలమని, ఆ పరిశోధనలు శీఘ్రంగా జరిగేటట్లు తాము చూడ గలమని శ్రీ త్రివేదీగారు హామీ ఇచ్చారు మన రాష్ట్రంలో బొంబాయి, అహమ్మదాబాదు, కోయంబత్తూరులలో పలె భారీ ఫ్యాక్టరీ వస్త్రపరిశ్రమను స్థాపించుట బాధ్యంగా కావచ్చును కాని గుంటూరులో పలెన రాష్ట్రంలో మరికొన్ని ప్రాంతాల నూలు మిల్లులను స్థాపించడానికి గల అవకాశాలను పరిశీలించవచ్చును; యథార్థానికి మనకు వస్త్ర మిల్లులు అవసరం లేదు. మన చేనేత పరిశ్రమకు కావలసిన నూలును తయారు చేసి, ఆ నూలుతో వస్త్రోత్పత్తి అయ్యే బట్టకు విక్రయ కార్యాలను కల్గించి మన వస్త్రాలు మన స్వంతానికి, మన రాష్ట్రపు పరిశ్రమలకు సమస్యగా వుండేటట్లు చేయవలసి వుంటుంది

అనగా ఆంధ్రప్రభుత్వం భారీ పరిశ్రమల విషయమైగాక కుటీరపరిశ్రమల విషయమే ఎక్కువ శ్రద్ధ వహించాలి ఈ విధమైన కుటీర పరిశ్రమలలో ప్రత్యేకంగా పేర్కొన తగింది తాటిపెల్లం పరిశ్రమ. ఈ పరిశ్రమ విషయంలో మన రాష్ట్రంలో ఇంతవరకూ ఏమీ జరుగలేదు

ఆంధ్రరాష్ట్రం కేవలం వ్యవసాయక రాష్ట్రంగానే వుండనవసరం లేదు దేశంలో అఖండగల ఖనిజసంపదను, ఇతర ముడిపదార్థాలనూ విచారించితే అనేక నూతన పరిశ్రమల స్థాపనకు అవకాశం వున్నట్లు ధృవపడుతుంది పరిశ్రమల స్థాపనకు కావలసిన పెట్టుబడిధనంమాత్రమే లభ్యం కాకపోవచ్చును

తుంగభద్ర, మచ్ ఖండ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు పూర్తి అయి రాష్ట్రానికి అంతటికీ కావలసినంత విద్యుచ్ఛక్తి సమకూరినప్పుడు కొత్త పరిశ్రమల స్థాపనకు కొందరు పెట్టుబడిదారులు ముందుకు రావచ్చును ఈలోపున కుటీర పరిశ్రమల ప్రోత్సాహానికే ప్రభుత్వం కృషి చేయవలసి వుంటుంది

ఇంటిలో శవం; ఇంటిమీద దాడి

దక్షిణాఫ్రికాలో మలాన్ పోలీసుల నిర్దాక్షిణ్య చర్యలు

జోహన్స్‌బర్గ్, అక్టోబరు 28: దక్షిణ ఆఫ్రికా పోలీసులు నేడు ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ నాయకుల ఇండ్లమీద దాడులు జరిపి, సోదాలు సాగించారు

ఈ నాయకులంతా ప్రెటోరియాలో వుంటున్నారు ఇందులో ఒకరి ఇంట్లో ఎవరో మరణించి అంత్యక్రియల్లో విమగ్నులై వున్నారు అయినా పోలీసులు తమ దాడిని విరమించుకోలేదు దాడి చేశారు సోదాలు చేశారు ఏవో కాగితాలు పట్టుకుపోయారు అరెస్టులు ఏమీ లేవు.

మహిళాభ్యుదయానికి కస్తూర్బా సంస్థ కృషి

ప్రజాసభ అధ్యక్షుడు మౌలంకర్ అభిభాషణ

ఇందూర్, అక్టోబరు 28 "దేశాభివృద్ధి ప్రజలు, లక్షలాదిప్రజలు సాంఘిక సేవచేస్తేతప్ప అసగా విద్య, పారిశుద్ధ్యము, సాంఘికన్యాయము, సమానత్వాలకు కృషి చేస్తేతప్ప రాజ్యాంగ విధానం సంకల్పిస్తున్న నూతన సాంఘిక కర్తవ్యవస్థను మన రాజసభలు, ప్రభుత్వాలు స్థాపించజాలవు" అని కస్తూర్బా జాతీయ సేవా సంఘం అధ్యక్షుడు డా॥ మౌలంకర్ ఈ వేళ యిక్కడ ఉద్బోధించారు

ఈ సంఘం ప్రధాన కార్యస్థానమయిన కస్తూర్బా గ్రామం నిర్మించడానికివచ్చిన వివిధ రాష్ట్రీయ కాంగ్రెస సభ్యులు, అహ్వానితులు శ్రీ మౌలంకర్ ఇలా అన్నారు: ఈ సంఘము చేస్తున్నదని నిలుపు మైనది గ్రామ మహిళలకు, పిల్లలకు సేవచేయడానికి ప్రత్యేకంగా తర్ఫీదు చేయబడిన స్త్రీలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు నగరవాసులకు చేసే ఏ స్వల్ప సేవ అయినా పత్రికలలోని వెక్కుతుంది నగరంలో కంటుస్థానపనులు జరిగినా, ప్రారంభోత్సవాలు జరిగినా పత్రికలు దాన్ని పెద్ద శీర్షికలక్రింద ముఖ్యస్థానంలో ప్రకటిస్తాయి కాని ఈ సేవ సాంఘిక కార్యక్రమాలపై విషయమై అలా జరగడంలేదు. మన దేశంలో 100 కి 80 మంది గ్రామాల్లో నివసిస్తున్నారు గనుక, జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో గ్రామాలకు ఎక్కువ ప్రాముఖ్యం యివ్వాల్సి వున్నది.

గ్రామ మహిళలను, అవసరుల్ప్రతమంచి, రోగములనుండి, అజ్ఞానమనుండి, దారిద్ర్యమునుండి విముక్తం చేయడానికి మాత్రమేగాక, జాతీయ నిర్మాణయత్నము, ఆత్మవిశ్వాసము, కలిగించడానికి సంఘంలో వారికి తగుచిత మైనస్థానం చేకూర్చడానికి ఈ సంఘం స్థాపితమైంది శిశు విద్య, ప్రాథమికవిద్య, ఆరోగ్యాభివృద్ధి, గ్రామపరిశ్రమాభివృద్ధి, వ్యవసాయము, పశుపోషణ ఈ సంఘ కార్యక్రమాలలో అంతర్గతంగా వున్నాయి గాంధి జాంభ సమరించి శ్రీలే ఈ కార్యక్రమాల నిర్వహణకు నియుక్తులవుతున్నారు. ఈ కార్యక్రమాలు నిర్వర్తించే వారికందరికీ ఒక సంవత్సరం గ్రామసేవికాశిక్షణం యివ్వాలని, ఎనుకొనబడిన సేవికలకు ఒక సంవత్సరం పాటు ప్రత్యేక శిక్షణ యివ్వాలని నిర్ణయించ బడింది

ఒక స్త్రీ గ్రామాల్లో పని చేయడం చాలా కష్టం, అజ్ఞానము, దారిద్ర్యము, మూఢనమ్మకాలు, కులతత్వము, అస్పృశ్యత గ్రామాల్లో బల్లి విరిసివున్నాయి గ్రామ పంచాయతీ ఓర్పువల్ల, ధైర్యం వల్ల, కార్యదీక్షవల్ల, ఓర్పువల్ల, సహనాతిప్రేమల్ల ఈ యిబ్బందులన్నిటిని అధిగమించ గలిగారు చాలా స్థలాల్లో వారు అస్పృశ్యతను నిర్మూలించారు. సురాపానము, ధూమపానం లేకుండా చేశారు, వైద్య సహాయం చేశారు మూలికాయించి వారికి ఆర్థిక సహాయం చేశారు. యువతులకు విద్య గరపారు వారికు ద్యోగమును సంపాందించారు సాంఘికంగా వెనక బడివున్న ప్రాంతాలలో 'బాల వాడీలను' నిర్వహించారు. ఎన్ని కష్టాలు తొడుక్కొన్న ఎటి అవమానాలు కలిగిన వారు ధైర్యపడకుండా తమ కార్యకలాపాలను చక్కగా నిర్వర్తించారు

ఈ సంఘము యింతవరకు 81 గ్రామాల సేవికా కేంద్రాలను, ఇతర శిక్షణ కేంద్రాలను స్థాపించింది. 180 చికిత్సా కేంద్రాలను, 206 గ్రామ సేవా కేంద్రాలను స్థాపించింది సుశిక్షితులయిన 582 మంది స్త్రీలను సంత్రిపాసులు గాను, హోస్టెల్స్‌లోనూ నియమించింది 1945 నుండి 1952 వరకు ఈ సంఘం వివిధ స్కీములలో 1 421 మందికి శిక్షణ యిచ్చింది 1952 సం॥ డిసెంబరు 31 తేదీన శిక్షణ పొందుతూ వుండిన వారి సంఖ్య 822

భారత సేనల శక్తిసామర్థ్యాలు

రక్షణమంత్రి ప్రశంస:

న్యూఢిల్లీ, అక్టోబరు 28: స్వాతంత్ర్యం వచ్చాక మన దేశరక్షణ పరిస్థితి క్రమేణా కానవడిందని రక్షణ వ్యవహార మంత్రి మహావీరత్యాగి అన్నారు. మన సైన్యం శక్తి సామర్థ్యాలు మనదిన ప్రగతి మూలంగా వున్నవన్నారు.

ప్రాంతీయసేన వార్షిక వార్షికోత్సవ సందర్భంలో రేడియో ప్రసంగం చేస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: దేశ వివిధ సేనలు ఎంత బలంగావున్నా ప్రజలు అంతకూడా అవసరం కొంచెం అప్పుడు దేశరక్షణకు క్రమబద్ధమైన కృషి చేయడానికి సైనికుల పరమ నిలబడే సామర్థ్య, సుశిక్షణలను పొంది వుండకపోతే ఏమీ ప్రయోజనం వుండదు. అందుకే ఈ ప్రాంతీయసేన నేర్పాటు చేసి ప్రజలకు సైనికశిక్షణ ఇస్తున్నాము ఇందులో ప్రజలకు అత్యాధునిక ఆయుధాలను ఉపయోగించడం కూడా నేర్పుతున్నారు. కనుక సైనికంగా, మానసికంగా స్వస్థులైన వారంతా తమ శిక్షణ పొందాలి

అగ్రరాజ్య సమావేశం

అమెరికా అధ్యక్షుని అభిప్రాయం

వాషింగ్టన్, అక్టోబరు 28 చర్చిల్‌తో మాట్లాడ్డానికైతే నాకేమీ అభ్యంతరంలేదు గాని, రష్యాతో పశ్చిమ రాజ్యాలు మాట్లాడ్డం అంటే ఆ రష్యన్‌లు తమను ఏమిటో తెలిసేదాకా, నాకు ఎంత మాత్రం ఇష్టంలేదని అమెరికా అధ్యక్షుడు ఐజన్‌హోవర్ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ స్పష్టంగా ప్రకటించారు

బాన్ చర్చిల్‌తో మంచిదా, త్వరలో పశ్చిమదేశాలన్నీ సూచనలు ఏమన్నా తున్నాయా అంటే, అటువంటి ఏమీలేదని అయన సమాధానం చెప్పారు చర్చిల్, నేను పారిస్లో హిరులంటే చర్చిల్ అంటే నాకు ఎంతో ప్రేమ, ఎంతో గౌరవంవున్నాయి అయినప్పటికీ కలుసుకోవడం కాకపోవడం వంటి సమే. మేమిద్దరం ఉత్తరాలు వ్రాసుకుంటూ వుంటాం; సంబంధాలు మంచిచుకుంటూవుంటాం; ఉత్తరప్రత్యుత్తరాలు జరిపినంతసేపుంటూవుంటాం; తంతివార్తలుకూడా మా యిద్దరిమధ్య నడుస్తూవుంటాయి అని ఐజన్‌హోవర్ ఈ విశేషాలను తెలియజెప్పారు

అమెరికన్ డెమాక్రాట్ల విమర్శ

అయితే అమెరికా అధ్యక్షుడు ఐజన్‌హోవర్, అయన విదేశాంగ మంత్రి డుల్లెస్, అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని అమెరికన్ డెమాక్రాటిక్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. అధ్యక్షుడితైతే, ట్రూమన్ విధానంమీద మనుకారం వున్నదిగాని, దాన్ని డుల్లెస్ పనిచేయడంలేదని, రిపబ్లికన్ పార్టీలోని మితవాదులను తృప్తిపరచడంకోసం, మిత్ర రాజ్యాలను మనకూడా ఈ డుల్లెస్ హింసిస్తున్నాడని సేనేటర్ హెర్బర్ట్ లేహ్మన్ విమర్శించారు. అందుకుఅయన ఇజ్రాయిల్‌కు ఇస్తున్న సహాయాన్ని, కమితికిసూడా తెలియ చేయకుండా ఆపివేయవచ్చాన్ని ఒక ఉదాహరణగా పేర్కొన్నారు

"ప్రకృతి" అంటే శ్రీకృష్ణప్ప భయం

కర్నూలు విద్యార్థుల సభలో ఛలోక్తులు

కర్నూలు, అక్టోబరు 28: "దేశం బాగుచేయడానికి స్వయంపోషకం కావలసిన తాము కష్టపడాలి ఇతరులపై ఆధారపడడానికి వీలులేకుండా వుండటానికి కలకారణం అనుకోవడం ప్రకృతి కల్గించే అశాంతిలేనివి కేంద్రఆహార శాఖ ఉపమంత్రి శ్రీకృష్ణప్ప విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ పరదాగా అన్నారు.

"తన ఆశాంతిరాలవలన నేను భాధించిన దానికి ఎడుకు తిరిగి చేసిన దానికి ఉద్యోగం వూడిపోతుంది. పోనీ అదనంగా ఆహారధాన్యాలు మిగిలేటట్టుగా పంటపండినా దానికి ఉద్యోగం పోతుంది. ఎందుకంటే అప్పుడు నేను మంత్రివర్గంలో అదనపు వ్యక్తినవుతాను"అని ఛలోక్తిగా అన్నారు

ఈ సమావేశానికి ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాలు మౌల్వీ సమ్మద్దు సాహెబ్ గారు అధ్యక్షత వహించారు

మంత్రివర్గంలోని యీ ఆహారాశాఖ క్రీడ గోరీక్ శ్రేది" అని శ్రీకృష్ణప్ప వర్ణించారు. ఆహారధాన్య ప్రజా విశేషాలతో శ్రీకృష్ణప్ప యీ సమస్యను పరిష్కరించ గల్గుతున్నారని ఆయన ప్రశంసించారు ఆయన మంత్రివర్గంలో చేరినప్పటికి ఆహార బడ్జెటు 50 లక్షల టన్నులనీ, అ సం॥ 89 లక్షల టన్నుల ధాన్యాలు దిగుమతి అయ్యాయనీ, యీ యేడు 30 లక్షల టన్నుల ఆహారధాన్యాలే దిగుమతి అయ్యాయనీ చెప్పే సం॥ అసలు ఆ అవసరమే వుండకపోవచ్చునీ అన్నారు

రష్యాకన్న మనం మెరుగు

స్వతంత్రం పొందిన నాటి నుంచి మన దేశాన్ని విప్లవాత్మకంగా రష్యాపాధించిన పద్ధతులతో పోల్చుతూ మనదేశమే మెరుగన్నారు మనం 35 యేళ్లలో రష్యనులు 35 సం॥ లలో సాధించిన దానికంటే ఘనవిజయాలు సాధించగలమని దీనికి కారణం మన అహింసాయుత స్వాతంత్ర్య పోరాటమూ, మనజాతీయకుడు నెహ్రూ ప్రతిభయే నన్నారు మనం స్వాతంత్ర్యం సాధించాక 8 యేళ్లలో పంచవర్ష ప్రణాళిక తేలిగ్గా మనమీ, రష్యాలో కమ్యూనిస్టులు అధికారంలో కొచ్చిన 10 సం॥ల వరకు తేలేక పోయారనీ అన్నారు

జనాభా సమస్య

జనాభాను అధికంగా పెంచటాన్ని ఆహారం అధికంగా వుత్పత్తిచేయడంలో మార్చాలని శ్రీకృష్ణప్ప యువకులకు సలహాయిచ్చారు విద్యార్థులు నుద్దేశిస్తు ఆయన, బియ్యం వాడకం తగించి గోధుమ విశేషంగా వాడాలనీ, గోధుమ విస్తారంగా వాడే జిల్లాలో జనసంఖ్య తక్కువనీ చెప్పారు.

స్వయంకృషితో స్థానిక సంస్థలు అభివృద్ధిచెందాలి

రాజమండ్రిలో గవర్నరు శ్రీ త్రివేదీ వుద్బోధ

రాజమండ్రి, అక్టోబరు 28 "అభ్యుదయ పథంలో పురోగమించడానికి కేవలం డబ్బేకాక, ప్రజలు ఐక్యంగా సాగించే సమైక్య కృషి కూడా- చాలా అవసరం" అని గవర్నరు శ్రీ త్రివేదిగారు రాజమండ్రి పురపాలక సంఘం వారి సమ్మాన పత్రానికి సమాధానం చెబుతూ నేడిక్కడ అన్నారు

గవర్నరు శ్రీ చందూలాల్ మాథుర్‌లాల్ త్రివేదీగారు తమ బృందంతో మోటారుకారులో నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు సాయంకాలం మూడు గంటలనుంచి రాజమండ్రిలో వరదలవల్ల నష్టపడ్డ ప్రాంతాల పరిశీలన ప్రారంభించారు.

మొదట గవర్నరు శ్రీ త్రివేదీగారు నగరభారత గురుకులానికి వెళ్ళారు అక్కడి ఆ గురుకులం ప్రధానాచార్యులు తిన్నేపులు బెల్లయ్యగారు గవర్నరుకు స్వాగతం చెప్పారు విద్యార్థులు గౌరవాభివందనం సమర్పించారు. అవిద్యార్థులలో వరదవల్ల బాధితులైన కొందరు గవర్నరుతో మాట్లాడారు బెల్లయ్యగారు వరదల్లో తమ పాఠశాల ఎలా నష్టపడిందీ, ఎంత నష్టం వచ్చిందీ, ఎంత మంది పిల్లలు వరదల్లో మరణించారు, ఎంత మంది పశువులు మరణించాయి, ఎంత మంది పిల్లలు, పెద్దలు, పశువులు ఎలా కొట్టుకుపోయారు, ఎలా మరణించారు అనుకునేటంత కరుణతో కృతజ్ఞతతో వివరించారు. ఆ తరువాత గవర్నరు ఇన్నిన్ పేటలకు చూచి గౌతమీ జీవకారుణ్య సంఘం కార్యాలయానికి వెళ్ళారు జీవకారుణ్య సంఘం అధ్యక్షులు బాబ్జీ బాగేశ్వరరావుగారు గవర్నరు వరదలకు వ్యాఖ్యానం చెప్పి ఆ సంఘం కార్యవర్గ శ్రీ పరమేశ్వరలింగం, వ్యవస్థాపకులు శ్రీ కొరుప్రోలు రామచంద్రరావుగారలను గవర్నరుకు పరిచయం చేశారు కొరుప్రోలు రామచంద్రరావు వారు జీవకారుణ్య సంఘం అమలు జరిపే వివిధ ప్రజాహిత కార్యక్రమాలకు గవర్నరుకు వివరించగా చెప్పి, ఆ బాధితుల పోషణ, చికిత్సాలయం మొదలైనవి భాగాలను చూపించారు. గవర్నరు సంతసించి ఆయా కార్యక్రమాలు చూచి చాలా సంతోషించారు వ్యక్తిగతంగా కొంత విరాళమిచ్చారని గవర్నరు కార్యదర్శి బాగ్దాసం చేశారు.

పురపాలక సంఘ సన్మానం

ఆ తరువాత గవర్నరు పంపకులు పురపాలకసంఘం కార్యాలయానికి వెళ్ళగా చైర్మన్ బాగేశ్వరరావు, కమిషనరు శ్రీ కృష్ణయ్యచెట్టి మరికొందరు పురపాలకసంఘ సభ్యులు వారికి స్వాగతమిచ్చారు. సంఘ మాతరం గేయగానం జరిగిన తరువాత చైర్మన్ బాగేశ్వరరావుగారు పురపాలక సంఘంతరఫున స్వాగత పత్రంచదివి గవర్నరుకు సమర్పించారు

గవర్నరు త్రివేదీగారు సమాధాన పత్రానికి సమాధానంచెబుతూ అలా అన్నారు:

"రాజమండ్రి కేవలం సాంస్కృతిక కేంద్రమేకాక ఆంధ్రరాష్ట్రానికి గుండెవంటిది. ఈ పట్టణానికి చారిత్రక వారసత్వంవున్నది అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు కావాలని మీరు ఇప్పుడు గతంలోను చేసినవిజ్ఞప్తులు తీసుకోవిధంగా పరిశీలించబడుతున్నవు ఇంతకంటె చేసుకుచ్చితంగా ఏమీ చెప్పలేము ఆంధ్రరాష్ట్రం ఆర్థిక పరిస్థితి ఎలావున్నదో ఇక్కడున్నవారందరికీ తెలుసును ఈ పురపాలక సంఘమే ఆరికంగా ఆంధ్రరాష్ట్రం కంటె మెరుగావున్నదని గవర్నరు ఛలోక్తిగా ఈ సందర్భంలో అన్నారు

ఆ తరువాత స్థానిక సంస్థలఅభివృద్ధి గురించి శ్రీ త్రివేదీ యిలా అన్నారు:

"1947 ఆగస్టులో మొదటిసారిగా నేను అమృత్‌సర్ పురపాలక సంఘాన్ని చూడడానికి వెళ్ళినప్పుడు వారు కూడా యిలాగే డబ్బుయివ్వండని విజ్ఞప్తిచేశారు అంతటనేను స్వయంగా వారికిడబ్బురాబట్టి పట్టణం అభివృద్ధి చెయ్యాలని పలహారిస్తూ వారికి బోధంపచ్చింది. కాని అదేసంవత్సరం నేనురెండోసారి అక్కడికి వెళ్ళినప్పుడు ఆ పురపాలక సంఘంవారి తమఆదాయం 40 లక్షలనుంచి తొంభై లక్షలవరకు పెరిగినట్లు చెప్పారు

కేవలం డబ్బుతోనే అభివృద్ధి సాధించలేము

"స్థానికసంస్థలు డబ్బు కావాలని రాష్ట్రప్రభుత్వాన్ని అడుగుతాయి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంవద్దకు వెళుతుంది సాధారణంగా జరిగేతతంగ ఇది కాని వీటన్నిటికంటె స్వయం సహాయం ఉత్తమమని అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరపడానికి డబ్బు కావాలని పంచాయతీలు మొదలైనవి ఆంధ్రప్రభుత్వాన్ని అడుగుతున్నవి ఇక రాష్ట్ర ప్రభుత్వ మేమో తనఆయవ్యయాలకే పరిమితంగా లేకుండావున్నది కేవలం డబ్బుతో మే అభివృద్ధి సాధించలేము

ప్రజలు తమంతటతాము సహకారంతో కృషిచెయ్యడంకూడా అభ్యుదయ సాధనకు అవసరం ఇప్పుడు ఆంధ్రరాష్ట్రానికి కావాల్సింది" గవర్నరు త్రివేదీగారి ప్రసంగాన్ని జాయింట్ కలెక్టరు రామలింగం, తహసీల్దారు శ్రీ రామారావు, పురపాలక సంఘ కార్యదర్శి గారు, సంఘాలు గవర్నరుకు వీడ్కోలు చేసిన సమయం కూడా యాయారు.

అటవీ సంపద అభివృద్ధి

విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలలోని అటవీ ప్రాంతాల్లో ఖనిజసంపద కృషిచేయడానికి పారిశ్రామికవేత్తలు ప్రయత్నిస్తున్నారు కనుక కేంద్రప్రభుత్వం వారికి స్వాగతంచెప్పారు. ఆ తరువాత వరదబాధితులకు కాకినాడ కృష్ణమిషన్ జరిపిన సహాయకార్యక్రమాలనుగురించి గవర్నరు ప్రశ్నించగా విశ్వ హిందూ పరిషత్ సంస్థ కాకినాడ, రెండు వేలమీద లేలు, కాటేపల్లు, కాపాలు, విద్యాలు మొదలైనవి వరదబాధితులకు వస్త్రాలు చేశామన్నారు. శ్రీ ఎస్ కె పాటిల్ పద్దనుంచిగాని, లేదా శ్రీరామోదపద్దనుంచిగాని వరదబాధితుల సహాయార్థం ఏమైనా వచ్చినదా అని గవర్నరు ప్రశ్నించగా లేదని స్వామీజీ చెప్పారు

ఆ తరువాత గవర్నరు పంపకులకు రామకృష్ణమఠంలో ప్రసాదం ఇచ్చారు అటుపిదప ఆ మఠానికి స్థలము భవనాలు, విరాళంగా అందిచ్చిన జాత కార్యోర్వి రామకృష్ణరావుగారిని గవర్నరుకు పరిచయంచేశారు

అటుపిదప గవర్నరు త్రివేదీగారు వరద బాధితులకు ఏర్పాటు చేయబడిన పూరింట్లవద్దకు వెళ్ళారు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని గవర్నరు శ్రీ త్రివేదీ ప్రశ్నించగా నూరురూపాయలుండింగి ఇంజనీరు రామారావు చెప్పగా ఒక్కొక్క ఇంటికి నాలుగు వేల రూపాయలయిందనీ, ఒక్కొక్కదాంట్లో పదిరూపాయలు అదనపు చేరి రెండు వాటాలుఅన్నాయనీ, విద్యుచ్ఛక్తి సప్లయి ప్రత్యేకంగా వాటాకు 1 కి.వా. చొప్పున చేస్తున్నారనీ గవర్నరుకు చెప్పారు ఈ ఇండ్లకు విద్యుచ్ఛక్తి సప్లయి పారిశ్రామిక ఏర్పాటుకు 50,000 రూపాయలయిందనీ మంచి నీటిసప్లయి పారిశ్రామిక ఏర్పాటుకు 60,000 రూపాయలయిందనీకూడా అయన గవర్నరుకు చెప్పారు.

ఆ తరువాత గవర్నరు త్రివేదీగారు కోర్లాం పేట, తుమ్మలపాలెం, అర్యాపురం, బిరంగపేట, సీతంపేటలకు మోటారుకారులో బోటు లింగాలవద్ద గోదావరిని పడ్డ గండిని చూడడానికి వెళ్ళారు.

అక్కడి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తమకు ఇవ్వాలనీ, ఇళ్లవాల నిర్మాణానికి డబ్బు ఇప్పించాలనీ, అభ్యర్థించుతూ, ఉచితంగా యీ పునరావాస కార్యక్రమంలో కాయకష్టం చేస్తామని తెలియచేస్తూ వరదవల్ల నష్టపడ్డ పారిజనులు గవర్నరుకు విజ్ఞప్తి సమర్పించారు

గవర్నరు వారి విజ్ఞప్తిని పూర్తి శ్రద్ధగా విని మరికొన్ని ప్రశ్నల ద్వారా వారి కష్టసుఖాలు తెల్సుకొన్నారు

ఇంతవరకు ఇవ్వబడిన గ్రాంట్ల వివరాలనుగురించి కలెక్టరు శ్రీ సాంబమూర్తి, సబ్‌కలెక్టరు శ్రీ రామోజీరావు, వరదబాధిత సహాయ కార్యక్రమశాఖ డిప్యూటీ కలెక్టరు మాధవరావుగారలు గవర్నరుకు వివరించారు

గవర్నరువద్దకు హరిజనుల తరఫున వల్లిన రాయబారవర్గానికి ఎక్స్ ఎమ్ స్వామిగారు నాయకత్వం వహించారు అతనివాతి కాస్మోపాలిటన్ క్లబ్ కార్యులతో మంచారకంగా గవర్నరు మంచి మంచి మాటలు మాట్లాడుతూ అమ్మ సుకాలు చెప్పారు

రాజమండ్రిలో శ్రీ త్రివేదికి విజ్ఞప్తులు

కాకినాడ గవర్నరు శ్రీ త్రివేదీ కుటీర జాతీయ్యమండలి, గౌతమీ జాతీయ్యమండలి, పురపాలక సంఘాలవారు విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు

పట్టణ జాతీయ్యమండలివారు శ్రీ త్రివేదీగారి ప్రతిభా విశేషాలను ప్రశంసించారు దేశరక్షణలోను ప్రధాన కార్యదర్శిగాను, సంఘాలు గవర్నరుగాను పేరు చేసిన సేవను కొనియాడారు

అటవీ సంపద అభివృద్ధి

విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలలోని అటవీ ప్రాంతాల్లో ఖనిజసంపద కృషిచేయడాన్ని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారని కలెక్టరు వారికి స్వాగతంచెప్పారు. ఆ తరువాత వరదబాధితులకు కాకినాడ కృష్ణమిషన్ జరిపిన సహాయకార్యక్రమాలనుగురించి గవర్నరు ప్రశ్నించగా విశ్వ హిందూ పరిషత్ సంస్థ కాకినాడ, రెండు వేలమీద లేలు, కాటేపల్లు, కాపాలు, విద్యాలు మొదలైనవి వరదబాధితులకు వస్త్రాలు చేశామన్నారు. శ్రీ ఎస్ కె పాటిల్ పద్దనుంచిగాని, లేదా శ్రీరామోదపద్దనుంచిగాని వరదబాధితుల సహాయార్థం ఏమైనా వచ్చినదా అని గవర్నరు ప్రశ్నించగా లేదని స్వామీజీ చెప్పారు

ఆ తరువాత గవర్నరు పంపకులకు రామకృష్ణమఠంలో ప్రసాదం ఇచ్చారు అటుపిదప ఆ మఠానికి స్థలము భవనాలు, విరాళంగా అందిచ్చిన జాత కార్యోర్వి రామకృష్ణరావుగారిని గవర్నరుకు పరిచయంచేశారు

అటుపిదప గవర్నరు త్రివేదీగారు వరద బాధితులకు ఏర్పాటు చేయబడిన పూరింట్లవద్దకు వెళ్ళారు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని గవర్నరు శ్రీ త్రివేదీ ప్రశ్నించగా నూరురూపాయలుండింగి ఇంజనీరు రామారావు చెప్పగా ఒక్కొక్క ఇంటికి నాలుగు వేల రూపాయలయిందనీ, ఒక్కొక్కదాంట్లో పదిరూపాయలు అదనపు చేరి రెండు వాటాలుఅన్నాయనీ, విద్యుచ్ఛక్తి సప్లయి ప్రత్యేకంగా వాటాకు 1 కి.వా. చొప్పున చేస్తున్నారనీ గవర్నరుకు చెప్పారు ఈ ఇండ్లకు విద్యుచ్ఛక్తి సప్లయి పారిశ్రామిక ఏర్పాటుకు 50,000 రూపాయలయిందనీ మంచి నీటిసప్లయి పారిశ్రామిక ఏర్పాటుకు 60,000 రూపాయలయిందనీకూడా అయన గవర్నరుకు చెప్పారు.

ఆ తరువాత గవర్నరు త్రివేదీగారు కోర్లాం పేట, తుమ్మలపాలెం, అర్యాపురం, బిరంగపేట, సీతంపేటలకు మోటారుకారులో బోటు లింగాలవద్ద గోదావరిని పడ్డ గండిని చూడడానికి వెళ్ళారు.

అక్కడి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తమకు ఇవ్వాలనీ, ఇళ్లవాల నిర్మాణానికి డబ్బు ఇప్పించాలనీ, అభ్యర్థించుతూ, ఉచితంగా యీ పునరావాస కార్యక్రమంలో కాయకష్టం చేస్తామని తెలియచేస్తూ వరదవల్ల నష్టపడ్డ పారిజనులు గవర్నరుకు విజ్ఞప్తి సమర్పించారు

గవర్నరు వారి విజ్ఞప్తిని పూర్తి శ్రద్ధగా విని మరికొన్ని ప్రశ్నల ద్వారా వారి కష్టసుఖాలు తెల్సుకొన్నారు

ఇంతవరకు ఇవ్వబడిన గ్రాంట్ల వివరాలనుగురించి కలెక్టరు శ్రీ సాంబమూర్తి, సబ్‌కలెక్టరు శ్రీ రామోజీరావు, వరదబాధిత సహాయ కార్యక్రమశాఖ డిప్యూటీ కలెక్టరు మాధవరావుగారలు గవర్నరుకు వివరించారు

గవర్నరువద్దకు హరిజనుల తరఫున వల్లిన రాయబారవర్గానికి ఎక్స్ ఎమ్ స్వామిగారు నాయకత్వం వహించారు అతనివాతి కాస్మోపాలిటన్ క్లబ్ కార్యులతో మంచారకంగా గవర్నరు మంచి మంచి మాటలు మాట్లాడుతూ అమ్మ సుకాలు చెప్పారు

రాజమండ్రిలో శ్రీ త్రివేదికి విజ్ఞప్తులు

కాకినాడ గవర్నరు శ్రీ త్రివేదీ కుటీర జాతీయ్యమండలి, గౌతమీ జాతీయ్యమండలి, పురపాలక సంఘాలవారు విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు

పట్టణ జాతీయ్యమండలివారు శ్రీ త్రివేదీగారి ప్రతిభా విశేషాలను ప్రశంసించారు దేశరక్షణలోను ప్రధాన కార్యదర్శిగాను, సంఘాలు గవర్నరుగాను పేరు చేసిన సేవను కొనియాడారు

అటవీ సంపద అభివృద్ధి

విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలలోని అటవీ ప్రాంతాల్లో ఖనిజసంపద కృషిచేయడాన్ని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారని కలెక్టరు వారికి స్వాగతంచెప్పారు. ఆ తరువాత వరదబాధితులకు కాకినాడ

ఆంధ్ర మంత్రివర్గంలో విశ్వనాథంగారి చేరిక

అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశంలో అసంపూర్తి చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ఆంధ్రదేశంలో ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి పి. వి. జి. రాజుగారు సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ చర్చ జరుగుతున్నది. రాజుగారు ప్రత్యేక ఆహ్వానంపై సమావేశంలో పాల్గొంటున్నారు.

ప్రకాశంపంతులుగారు పార్టీనుంచి తప్పుకొని, ఆంధ్రముఖ్యమంత్రియయి, ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో పార్టీ కైర్మన్‌గా వుండిన శ్రీ వెన్నేటి విశ్వనాథంగారు ప్రకాశంపంతులు పార్టీలో తీవ్రమైన విభేదాలకు కారణమైంది. పార్టీ సభ్యుడుగా ప్రభుత్వంలో చేరడానికి, కాంగ్రెసుతో కలిసి మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి తమకు హక్కు కలదని విశ్వనాథంగారి వాదం. ఈ హక్కు ఆయనకు లేదని రాజుగారి నాయకత్వానగల వర్గంవారి వాదం.

విశ్వనాథంగారు ఈ సమావేశానికి స్వయంగా హాజరుకాలేక పోయినందున, తమ అభిప్రాయాన్ని వ్రాసి పంపినట్లు తెలిసింది. ఇతర ప్రజాప్రతినిధులు ఈ పార్టీ తరఫున ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి ప్రకాశంగారికి అదేశమిచ్చిన కార్యవర్గ తీర్మానమనుసారం కాంగ్రెసుతో కలిసి మంత్రివర్గం ప్రభుత్వం స్థాపించే అధికారం తమకు ఏకగ్రీవంగా కలదనీ, ప్రకాశంగారు పార్టీనుంచి తప్పుకొన్నందున అయనకిచ్చిన అధికారం తమకు సంక్రమించిందనీ విశ్వనాథంగారు వాదం. విశ్వనాథంగారు తమ అభిప్రాయాన్ని వ్రాసి పంపినట్లు తెలిసింది.

రాజుగారేమో ప్రకాశం గారు ప్రభుత్వ నాయకత్వం వహించేనిమిత్తం పార్టీని వదిలిపోయారు కనుక, కాంగ్రెసుకు సంబంధించినంత వరకూ పార్టీ పరిస్థితి మారిందనీ, విశ్వనాథంగారు మంత్రివర్గంలో చేరడానికి నిశ్చయించుకొనేముందు చేసియ కార్యవర్గాన్ని సంప్రతించవలసి వుండెననీ కార్యవర్గానికి తెలియ చేసినట్లు తెలిపినంత వరకే చర్చ అనంతరం ఈ విషయంలో ఒక నిర్ణయం చేస్తారని అనుకొంటున్నారు. ప్రభుత్వంలో చేరడంలో విశ్వనాథంగారు తమ అధికారాన్ని మీరి ప్రవర్తించారని కనక కార్యవర్గం నిర్ణయించేటట్లయితే, పార్టీలో అయనకుగల సంబంధాన్ని గురించి ఆలోచించవలసివుంటుంది.

కార్యవర్గంలేకపు, తిరుగుబాటులో వచ్చే ఎన్నికలప్పుడు తమవార్టీకన్యూనిస్టులతో బుజాలు కలిపే విషయం కూడా చర్చించవున్నది. ఆంధ్రపార్టీజాయకుడు పట్టంతానుపిళ్లై ఈ విషయమై జాయకులతో ఇప్పటికే సంభాషణలు జరిపివున్నారు.

ఇవ్వాళే చాలాసేపు పార్టీ వ్యవస్థకు సంబంధించిన విషయాలపై చర్చించారు

లోగడ ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా వుండి, ఇప్పుడు రాజ్యసభ సభ్యుడుగా వున్న రాధాకృష్ణ బిశ్వాసరాయ్ కాంగ్రెసు నుంచి తప్పుకొని ప్రజాసోషలిస్టు పార్టీలో చేరారు.

మద్రాసు సెక్రటేరియట్

మద్రాసు, అక్టోబరు 29 మద్రాసు సెక్రటేరియట్‌లో 20 మంది 9 ఎ(1) శాఖాధికారుల నియమించ బడినవి సమాచారాలను సంపాదించుటకు తిగ్గిస్తారని మద్రాసు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు

మంచుబాధనుండి బద్రీనాథ్‌కు విముక్తి

కళ్గించడానికి దేవాలయం కమిటీ ఆలోచనలు

లక్నో, అక్టోబరు 27: శీతాకాలంలో, తీర్థయాత్రకు బద్రీనాథ్‌కు అననుకూలంగా చేస్తున్న మంచుగడ్డల బారినుండి, వేద ప్రసిద్ధమైన ఈ దేవాలయాన్ని సంరక్షించడానికి తగిన ప్రయత్నాలను చేయడాన్ని గూర్చి ఆదేవాలయం కమిటీవారు ఆలోచిస్తున్నారు

ఈ దేవాలయం వున్న కొండక్రింద ఆకస్మిక వెంచిపట్లయితే తీవ్ర నష్టం బాధ తప్పదుందని, అప్పుడు శీతాకాలంలోగూడా యాత్రీకులరాకడానికి పోకడానికి వీలుకల్గవచ్చునని ఈ కమిటీవారు భావిస్తున్నారు

ఈ పని చేయడానికి 2,8 లక్షల రూపాయలు కావాలి అందువల్ల ఇప్పుడు వీరు ప్రభుత్వంవారితో ఈ విషయమై చర్చిస్తున్నారు

అమెరికా విదేశాంగ విధానంలోటుపాట్లు

నెహ్రూను నిరసించటం ఒకటని లండన్ టైమ్స్

లండన్, అక్టోబర్ 28: భారత ప్రధాని పండిత నెహ్రూ తూర్పు ఆసియాఖండంలోని కమ్యూనిస్టేతర ప్రజలకు ప్రతినిధి అని చెప్పకతప్పదని లండన్ టైమ్స్ పత్రిక నేడు ఉద్ఘాటించింది. నెహ్రూ ఆసియా ప్రతినిధికాదనీ, అట్లా అనుకొనటమే అమెరికా చేస్తున్న పెద్దతప్పులో ఒకటనీ అమెరికన్ కాలమిస్ట్ వాల్టర్ లిప్‌మన్ చేసిన విమర్శ అసమంజసంగా టైమ్స్ ఈ విధంగా వ్రాసింది.

"ఆసియాలో అమెరికా వింతేయాలి అన్న విషయమై సోవియట్ ప్రభుత్వం అభిప్రాయం ఏమి మారేట్లు కనిపించదు ఆయన అభిప్రాయాలన్నీ నిక్షేధాల పరంపర అని చెప్పవచ్చు కమ్యూనిస్టుపైనాన్ని నిర్మించవద్దు, పెకింగ్ ప్రభుత్వానికి సమితిలో స్థానం ఇవ్వకూడదు, భారోగ్రాను పైనాటు అప్పగించకూడదు, నెహ్రూ అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదు, సలహదేశాలతో 'చిన్న అమెరికా'సంఘాలు పెట్టుకోకూడదు. ఈ విధంగా ఆ అభిప్రాయాలు ఉన్నవి. ఇటువంటి అభిప్రాయాలే అమెరికా విధానాన్ని నిర్ణయిస్తున్నవి" అని టైమ్స్ వివరించింది

పైనాటు సమితిలో సభ్యత్వం ఇవ్వకపోవటం సమితిసిద్ధాంతాలకే విరుద్ధమని ఆ పత్రిక నిరసించింది.

కాందిశీక అస్తి ఒప్పందం ఉల్లంఘన బాధ్యత

ఎవరిదో తేల్చడానికి విస్పష్టిక విచారణ అవసరమని కరాచీకి ఢిల్లీసూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 28: కాందిశీకఆస్తివిషయమై 1949 సం॥లో భారత పాకిస్తాన్లు చేసుకొన్న కరాచీఒడంబడిక ఉల్లంఘింపబడడానికి బాధ్యత భారతదేశానిదో, పాకిస్తానుదో నిర్ణయించే పని నిష్పాక్షికుడైన ఒక వ్యక్తికి వదిలిపెడదామని భారతప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి సూచించినట్లు తెలిసింది

ఈ వ్యక్తి ఈ రెండు దేశాలకు చెందనివాడూ, ఉభయ ప్రభుత్వాలూ ఆమోదించిన వాడూ అయివుండాలని కూడా సూచించారట

ఈ విషయమై వివాదం అంతు లేకుండా కొనసాగడం ఉభయ దేశాల పర్యవసంబంధాల దృష్ట్యా మంచిది కాదని భారత ప్రభుత్వం భావించినందువల్ల ఈ సూచన చేయడమైంది. భారతదేశం సూచించిన నిష్పాక్షిక వ్యక్తి ఒడంబడిక ఉల్లంఘనకు బాధ్యతి ఎవరిదో తుది తీర్పుగా చెప్పి వేయగలడని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడ్డారు.

పాకిస్తాన్ ప్రభుత్వం తరఫున మాట్లాడ గల వారూ, కార్యతత్వ గల మంత్రులూ కూడా పదేపదే భారతదేశం ఈ ఒడంబడికను ఉల్లంఘించిందని ఆరోపించారు. పాకిస్తాన్ చర్యల వల్లనే ఒడంబడిక నిర్జీవమై పోయిందని భారతప్రభుత్వం అంటూ వచ్చింది అంతేకాక ఒడంబడికకు విరుద్ధంగా పాక్ ప్రభుత్వం చేసిన చర్యల కనేకానికి అధికోపణ తెలిపి వున్నది కూడా. అయినా పాకిస్తానీలు తమ ఆరోపణలను వల్లిస్తూనే వున్నారు

ఇటువంటి విషయాలగురించి బహిరంగ వాద ప్రతివాదాలకు దిగడం మంచిది కాదనీ, నిష్పాక్షిక దర్యాప్తు ద్వారా వీటికి తావు లేకుండా చేసి వేసుకోవడం శ్రేయస్కరమనీ భారత విదేశాంగ మంత్రి పాకిస్తాన్ విదేశాంగ మంత్రికి జ్ఞాపకపట్లు తెలిసింది.

అమెరికన్ సేనల ఉనికికి ప్రతిఘటన

(1 వ పేజి తరువాయి)

తటస్థ రాజ్యాల సంఘం నేడు ప్రకటించింది ఇందులో 5 గురు ముగ్గురార్ల చేత హత్యచేయబడ్డారు. ఒకరిని పొడిచి చంపటం, ఒకరిని రెండు కాళ్లూ కోసివేసి మృత్యువువాత పడచేయటం, మరొకరిని చిత్రహింసపెట్టి చావబోయేటప్పుడు శిబిరం బయట పారవేయటం, ఇద్దరిని తిండిలేకుండా కొట్టి చంపటం జరిగింది

అమెరికన్ ప్రచారం

పశ్చాత్తాపించు పశ్చాత్తాపకు అంగీకరించని ఖైదీలమీద బల ప్రయోగం చేయవలసివస్తే, దాని బదులు తమ బాధ్యతను వదిలి వెళ్ళటానికి ఇండియా, స్విట్జర్లాండ్‌లు నిశ్చయించినవని ఒక అమెరికన్ వార్తాసంస్థ ప్రచారం చేసిన వార్త అసత్యమని తటస్థ సంఘ ప్రచురణోద్యోగి వేడిక్కడ ఖండించారు

కొరియాపై ప్రధాన ప్రకటన

శుక్రవారం చేస్తామని తిమ్మయ్యగారి సూచన

పాన్‌ముంజాన్, అక్టోబరు 29

శుక్రవారం ఉదయం 11 గంటలకు తాను అత్యావశ్యకరమయిన ప్రకటన ఒకటి చేయబోతున్నానని తటస్థ రాజ్య సంఘాధ్యక్షుడు తిమ్మయ్యగారు నేడిక్కడ ప్రకటించారు

కొరియా ఖైదీ శిబిరాల్లో జరుగుతున్న ఘాతుక కార్యలపై చర్చ జరుపుతున్న తటస్థసంఘం ఈ ప్రకటన చేయటానికి ఒక గంటముందు మరొకసారి సమావేశమవుతుంది నేరాలపై పూర్తులను నిలబడుకుని రాబలసిందని తటస్థ సంఘం కమ్యూనిస్టు ప్రతినిధులకు నేడు చెప్పింది.

కొరియాలో అమెరికన్ నావికాదళ సైనికబలాల అధిపతి జనరల్ క్లార్క్ నేడు సియోల్‌లో మాట్లాడుతూ అమెరికన్ బలాలు త్వరలో తమ స్వదేశానికి వెళ్లవచ్చునన్న అభిప్రాయం వెల్లడించారు.

మద్రాసు గవర్నరు ఉత్తరవులో వర్తించని రెండు నెలలకు ఆంధ్రబడ్జెట్

కర్నూలు, అక్టోబరు 29: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ఖర్చులకుగాను అనిభక్త మద్రాసు రాష్ట్ర గవర్నరు లోగడ ప్రత్యేకంగా డబ్బు మంజూరు చేశారు. ఆ ఉత్తరువులు వర్తించని కాలానికైన బడ్జెట్ నిబంధనలను ఆంధ్ర ప్రభుత్వం వచ్చే జనవరి ప్రారంభంలో శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టనున్నదని ఇప్పటి సూచనల ప్రకారం ఇక్కడ తెలుస్తున్నది.

అనిభక్త మద్రాసు రాష్ట్రగవర్నరు ఆ ఉత్తరువులు వర్తించే బడ్జెట్‌లోను మిగతా రెండు నెలల బడ్జెట్‌లో ఆ సమావేశంలో ప్రవేశపెట్ట నున్నారో లేక అక్టోబరు మొదటివేదీనుంచి నెలవారీ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారో ఇంకా స్పష్టంగా తెలియలేదు

ఆంధ్రమంచి రాజ్య పరిధిలు జరుగవలసిన శాసనాల స్థానాల పునఎన్నిక సంబంధం 28 న జరిగే ఆంధ్రశాసనసభ సమావేశంలో జరుగవని

కంఠం యువజన సమాఖ్య కార్యవర్గం

కంఠం, అక్టోబరు 22 పట్టణ యువజన సమాఖ్య వార్షిక సర్వసభ్య సభ నేడు శ్రీయువ్ యస్ సభాధ్యక్షతలో జరిగినది. అధ్యక్షులు-యువ్, రాష్ట్ర యువ్ డీన్ ఉపాధ్యక్షులు కొనకట గంగిరెడ్డి, కార్యదర్శి-పొట్టిదుర్తి సుబ్రహ్మణ్యం, సంయుక్త, కార్యదర్శి - మూడాల ఆనందం, సందం రంగసుబ్బయ్య, సుబహ్మణ్యం, గోళ్ల రంగయ్య, యన్ యన్ బాబు, సుంకాల వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ కరీం సాహెబ్ జానీ ఖాన్‌గార్లు.

రాజమండ్రి, అక్టోబరు 25 ఈ శాఖలోకాలో యీరోజు చక్కగా వర్షాలు కురిసినవనీ, పేద్దపు పనులకు కావలసిన డబ్బు రైతులబద్ద లేదనీ, పెంటపే ప్రభుత్వం ఎద్దుల బయాలూ, ఎరువులకుగాను బుణం, విత్తనములు సప్లయి చేయాలనీ, తాలూకా కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ పదవల సుబ్బన్నగారు ప్రకటిస్తున్నారు.

కర్నూలులో నీటి ఎద్దడి చాలావరకు నివారణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 28 ఈ పట్టణంలో నీటిఎద్దడి చాలావరకు తగ్గింది ఇప్పుడు రోజుకు అరులక్షల గాలన్ల నీళ్ళు సప్లయి చేస్తున్నారు

పట్టణంలో ఎనుపప్రాంతాలకు ఇది వరకుకంటె ఒకగంట ఎక్కువసేపు అంటే మధ్యాహ్నం మూడుగంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు నీళ్ళు సప్లయి చేస్తున్నారు ఇది వరకు పేటపజామున అయిదుగంటల నుంచి వుదయం పదిగంటలవరకు సాయంకాలం నాలుగిటినుంచి రాత్రి ఎనిమిదింటివరకు నీళ్ళు సప్లయి అయ్యేవి. ఎనుపప్రాంతాలకు పేటపజామున నాలుగు గంటలనుంచి అయిదు గంటలవరకు మాత్రమే నీళ్ళు సప్లయి చేయబడేవి

వాటర్ వర్క్సు వద్దనున్న నాలుగు ఫిల్టర్ బెడ్‌లు (బడబోతి యంత్రాలు) కొంత పనిచేస్తున్నాయి

వాతావరణం అనుకూలంగా వుంటే ఫిల్టర్ బెడ్‌ల మరమ్మతు ఒకవేలలో పూర్తికావచ్చు వాటిలోని పాత ఇసుకను పూర్తిగా తీసివేసి కొత్త ఇసుకను వేసి ఆలోచన ఒకటివున్నది రైళ్ళల్లోనే ఇసుకరాకాలి కాబట్టి సంచి ఫిల్టర్ బెడ్‌లవద్దకు రోడ్డులేక పోవడంవల్ల స్టేషన్ నుంచి ఇసుకను అక్కడికి చేరవేసే సౌకర్యం లేకపోవడమే ఈ మరమ్మతులో త్వరగా జరక్క పోవడానికి కారణమంటున్నారు మూడువేల ఆడుగుల పొడవున ఈ రోడ్డు నిర్మించవలసి వున్నది దీనికి సుమారు నాలుగువేల రూపాయలు ఖర్చవుతుందని అందరూ వేస్తున్నారు. ఈ విషయానికి సంబంధించిన అందవాలను మున్సిపల్ ఇంజనీరు కె వెంకటేశ్వర రావుగారు కమిషనరుకు పంపించారు.

రెండు ఫిల్టర్ బెడ్‌లను కొంతవరకు మరమ్మతు చేసి శుభ్రం చెయ్యడం పూర్తయింది మరి రెండింటిని ఇప్పుడు మరమ్మతు చేస్తున్నారు అది కూడా పూర్తి కావస్తున్నది కనుక మూడు రోజులలో నీళ్ల సప్లయి మామూలు స్థితికి రావచ్చును కొంటున్నారు. అవసర పరిస్థితులలో వినియోగించడానికి వీలుగా మరి రెండు ఫిల్టర్ బెడ్‌లను కూడా మరమ్మతుచేసి సిద్ధంగా వుంచుతారు. అదు ఫిల్టర్ బెడ్‌లను కొంతవరకు మరమ్మతుచేసి శుభ్రం చేయించడానికి ఇరవై వేల రూపాయలవుతుందని మొదట అనుకొన్నారు అయితే ఈ పనంతా పురపాలక సంఘం పర్యవేక్షణలో జరుగుతున్నందున ఈ పని పూర్తయేటప్పటికి మహా అయితే 15 వేల రూపాయల ఖర్చు కావచ్చని మున్సిపల్ ఇంజనీరు నేడన్నారు.

యలమంచిలి మేజరు పంచాయతీ అధ్యక్షులు

యలమంచిలి, అక్టోబరు 27 గ్రామ మేజరు పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ అడారి వెంకటరమణయ్య గారు ఎన్నికైనట్లు ప్రకటించ బడినది మొత్తం 5 800 వోట్లకు 3708వోట్లు పోలైనవి. (స్వ వి.)

గవర్నరు త్రివేదీ అభిభాషణ

(1-వ పేజీ తరువాయి)

చుతూ వీరుకొండ రామారావుగారు గవర్నరు త్రివేదీకి విజ్ఞప్తి పత్రం సమర్పించారు ఆ సూచనలను హామీభూతితో పరిశీలిస్తానని గవర్నరుగారన్నారు

అక్కడినుంచి ధవళేశ్వరానికి తిరిగి వచ్చేదారిలో పరిచయపల్ల తిమిరి కలిగిన కష్టాలు వివరిస్తూ కాలేరు రైతులు గవర్నరుకు విజ్ఞప్తి పత్రం సమర్పించారు ఆ సందర్భంలో కాకరాల బుచ్చిరాజుగారు గవర్నరు త్రివేదీగారికి పూలదండ వేసి సన్మానించారు

గౌతమీగ్రంథాలయ సందర్శనం

ఆ తరువాత గవర్నరు త్రివేదీగారు రాజమండ్రిలోని గౌతమీ గ్రంథాలయానికి వెళ్ళగా ఆ గ్రంథాలయం అధ్యక్షుడు బాబ్జీపు బాపిరాజుగారు గవర్నరుకు పూలదండ వేశారు దాన్ని పత్రికాధిపతి దివిగారు శ్రీమతి తుమ్మల త్రివేదీగారికి పూలదండ వేశారు.

ఆ గ్రంథాలయపాలక వర్గం తీసిన ఫోటోతీయించుకొని గవర్నరు అక్కడి గ్రంథాలన్నిటినీ పరిశీలనగా చూచారు. ఆ గ్రంథాలయంలోవున్న కాశీఖండ గ్రంథాలు, కాశీపత్ర గ్రంథాల పట్ల గవర్నరు చాలాసేపుహాలులో శ్రద్ధచూపించారు.

అటుపిమ్మట గ్రంథాలయ అధ్యక్షుడు బాపిరాజుగారు గవర్నరుకు సమర్పణ పత్రం సమర్పించారు. అందుకు సమాధానం చెబుతూ ఆ గ్రంథాలయం నడుపడానికి వచ్చినందుకు చాలా సంతోషంగా వున్నదని గవర్నరు అన్నారు. ఆంధ్రలోకల్లా ఇదిపెద్ద గ్రంథాలయం. గ్రంథాలయానికి ఆదాయం ఎక్కువైతే త్వరలో ఇంకా కూడా అభివృద్ధి చెందడానికి వీలుగా రాజమండ్రి పట్టణానికి బయటనుంచి కూడా సభ్యులను చేర్పించాలని గవర్నరు సలహా చెప్పారు. ఈ గ్రంథాలయం త్వరలో ఇంకా అభివృద్ధి చెందాలని ఆశీర్వదిస్తున్నానన్నారు

గౌతమీ విద్యాపీఠ దర్శనం

అక్కడినుంచి గవర్నరుదంపతులు గౌతమీ విద్యాపీఠానికి వెళ్ళగా కాంతేశుల జగన్నాథ గోపాలరావు, శ్రీపాద వెంకట్రమణ శాస్త్రిగారలు, ఇంగ్లీషు, సంస్కృతభాషలలో గవర్నరుకు సమ్మానపత్రం సమర్పించారు

'రాజమండ్రి ఆంధ్రరాష్ట్ర వైజ్ఞానిక కేంద్రం'

గవర్నరు త్రివేదీగారు సమాధానం చెబుతూ చిన్నతనంలో సంస్కృతం మాట్లాడేవాడినన్నారు. అలవాటు లేకపోయినప్పటికీ సంస్కృతం పోతున్నానని, ఇంతమంది పండితులున్న సభలో ఇంగ్లీషులో ఉపన్యసించవలసి వచ్చినందుకు విచారిస్తున్నానని త్రివేదీగారన్నారు. ఈ మూడురోజుల పర్యటనలో రాజమండ్రి ఆంధ్రకు వైజ్ఞానిక రాజధాని అన్న అభిప్రాయం తనకు కలిగినదంటూ యిలా అన్నారు

"అవసర ప్రభుత్వశాఖలన్నింటినీ ఒకచోట కేంద్రీకరించడానికి వ్యక్తిగతంగా నేను వ్యతిరేకిని వివిధ ప్రాంతాలలో వివిధ శాఖలు వెలకొల్పితే ఆ కేంద్రాలతో పాటు రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రదేశమంతటికీ సంస్కృతిని పెదవల్లడం ద్వారా యీ విద్యా ఏర్పాటుఇంకా అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నాను"

అవసరాల రామారావుగారు, గవర్నరు త్రివేదీగారి ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు.

అంతకు ముందు ప్రభుత్వం ఆంధ్ర ఆస్థానకవిగవర్నరు దంపతుల సౌకర్యం చూచారు

ఆంధ్రసేవా మండలి కేంద్రానికి ప్రారంభోత్సవం

గవర్నరుగారిపతీమణి శ్రీమతి త్రివేదీగారు సేవామండలి కొత్త కేంద్రానికి ఆర్యాపురంలో ప్రారంభోత్సవం చేశారు ఆ సందర్భంలో జరిగిన సభకు వుండవల్లి లక్ష్మీదేవిగారు అధ్యక్షత వహించారు వరద బాధితులకు సేవామండలి (గిర్డఆఫ్ సర్వీస్) చేసిన సహాయం గురించి దామెర్ల వెంకట్రావుగారు ఆ సభలో వివరించారు.

శ్రీమతి తుమ్మల త్రివేదీగారు హిందీలో ప్రసంగిస్తూ చిన్న చిన్న సంఘాల సేవ్వరచి, ప్రత్యేక కార్యక్రమాలు జరిపించి, సభ్యుల సెక్కువగా చేర్పించి సేవామండలికి ఆదాయం చేకూర్చాలని సలహా యిచ్చారు

మనకు నిరాశం లేకుండా సేవకార్యాలలో పాల్గొంటున్నందుకు పంతొమ్మంగావున్నదని కర్నూలులో త్వరలో సేవను ఏర్పాటు చేయవున్న సేవామండలి సభ్యుల సమావేశానికి నీవుకూడా ప్రతినిధులను పంపించాలి అనికూడా శ్రీమతి తమకు త్రివేదీగారన్నారు

ఆమె ప్రసంగాన్ని అడ్డుపల్లి నివేదా పండా దేవిగారు తెలుగులోకి తర్జుమా చేశారు పూర్ణపరిధ్యామిగారి కృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది

తుని తాలూకాలో 20 వేల ఎకరాల సాగు

గవర్నరు శ్రీ త్రివేదికి కాసనసభ్యుని వినతి

తుని, అక్టోబరు 28 రాష్ట్ర గవర్నరు శ్రీ త్రివేదీని కాకినాడలో కలుసుకుని తుని శాసనసభ్యులు శ్రీ రాజాపర్వతాయి వెంకట కృష్ణంరాజు మాట్లాడుతూ ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు అందులో యిలా విజ్ఞప్తి చేశారు.

తుని తాలూకాలోను చేతులమీద ఫీల్డ్‌లోను తాండవ, పంప నదులు కలవు ఈ ప్రాంతంలో ఆనకట్టలు కట్టినట్లయిన 20 వేల ఎకరాల మాగాణి పొలాలకు నీరు కలదు ' ఈ ప్రాంతపులు లేనందువలనే యీ తాలూకాలో తరచుదుర్భరుంగంధ్రపడుతున్నదికనక పంచవర్షపరకు పనులకై 40 వేల రూ. ఆ మంజూరైనవి. ఈపంచవర్షపరకూడ చేరువు క్రింద మాగాణి పంట పూర్తిగా పోయింది పై చెప్పిన రెండు ప్రాజెక్టులు కొద్ది ఖర్చుతో స్వల్పకాలంలో నిర్మించ బడగలవు

చేరవాని పాలెం వద్ద తాండవ ప్రాజెక్టు అందవాలు, పరిశీలన పూర్తి అయినది తుని తాలూకాలోను, నీళ్ళ ఖజల్లాలో దీని కాసుకొని వున్న పరిసర గ్రామాలలోను 10 వేల ఎకరాల భూమి మాగాణి కాగలదు తుని పట్టణం చాలా ముఖ్యమైనది కొప్పు వాణిజ్య కేంద్రం ఇదివరలో 1928, 1949 లలో వరద ప్రమాదానికి గురియై లక్షల కొలదీ నష్టపడింది ఆనకట్ట కట్టితే యీ ప్రమాదం నివారించ బడుతుంది చీఫ్ యింజనీరు కూడ యీ విషయం పరిశీలించారు. తక్షణం దీనికి ప్రతిపాదనం యివ్వాలని కోరుతున్నాను"

ఉద్యోగ వార్తలు

కర్నూలు, అక్టోబరు 29 మద్రాసు గ్రామీణ సంక్షేమశాఖ అసిస్టెంటు సెక్రటరీ శ్రీ భక్తవత్సలు ఆంధ్ర అభివృద్ధిశాఖ అసిస్టెంటు సెక్రటరీగా నియమించబడినారు

మద్రాసు అభివృద్ధిశాఖ మంత్రి పెంచెండెంటు శ్రీ కె బసవారెడ్డి ఆంధ్ర అభివృద్ధిశాఖ అసిస్టెంటు సెక్రటరీగా తాత్కాలికంగ నియమించబడినారు.

కర్నూలు స్పెషల్ కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంటు శ్రీ యం ఆదినారాయణులు జాయింటు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ పెంటుకు పర్సనల్ అసిస్టెంటుగ నియమించబడినారు

శ్రీయం కరియప్ప సంటూరు జిల్లాబంగోలుకు జనరల్ డ్యూటీకి నియమించబడ్డారు ఆ స్థానంలో వున్న శ్రీ కె వి. రామనాథన్ గారిని బదిలీచేశారు.

శ్రీ కె సుబ్బన్న, పి. వెంకటరమణ (రెండర్లు) అసిస్టెంటు ఫారెస్టు కన్సర్వేటర్లుగా నియమితులైనారు.

శ్రీ పి. వి. రత్నం (కోవ్యూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు) గారికి 2 నెలలు సెలవుమంజూరైనది.

ఇజ్రేల్‌కు ఆర్థిక సహాయం

అమెరికా నిశ్చయం

వాషింగ్టన్, అక్టోబరు 28: ఇజ్రేల్‌కు ఆర్థిక సహాయం కొనసాగించడానికి మళ్ళీ అమెరికా నిశ్చయించింది ఈ సహాయం అపుచేయాలని గతవారం తలపెట్టింది కొత్తనిర్ణయాన్ని ఇవ్వాళ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రకటించారు విదేశాంగమంత్రి డల్లెస్ ఇజ్రేలుకు 26 మిలియన్ డాలర్లు కేటాయించినట్లు ప్రకటించారు.

ట్రస్టీ సమస్యపై నిర్ణయం

మారదని ఈడెన్ స్పష్టీకరణ

లండన్, అక్టోబరు 28: ట్రిస్టీలో 'ఎ' భాగాన్ని తీసుకుపోయి ఇటలీకి దానం చేయాలని, మేము, అమెరికన్లు నిర్ణయం చేసినప్పుడు యుగోస్లావియా ఇంకనట్టిగా, పైన్యాన్ని ఉపయోగించడంవరకు వస్తుందన్న ఆలోచనే మాకుతట్టలేదు, అని బ్రిటన్ విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ తమ ఇంగిలీలోపాన్ని నేడు పార్లమెంటు కామన్సు సభలో అంగీకరించారు.

ఇక యుగోస్లావియా అస్త్రాపైన్యాలను ఉపయోగిస్తామనడం పెదిరించడమే నని, అట్టి పెదిరింపుకు ఇందులో కారణం ఏమీ కన్పించదనికూడా ఈయన యీ పార్లమెంటుకు తెలియచేశారు. అంతేగాక, ఇటలీకి యీ ప్రాంతాన్ని యిచ్చి, తమపైన్యాలను ఉపసంహరించాలన్న ఆంగ్లో- అమెరికన్ నిర్ణయం మారదని కూడా చెప్పారు.

తమ మనుష్య త్వరలో పరిష్కారం కావాలి అదికూడా త్వరలో పరిష్కారం కావాలి అట్లా యిది త్వరలో పరిష్కారం కాకపోతే, పశ్చిమ రాజ్యాల రక్షణ ఏర్పాటుకు దెబ్బ తగులుతుంది. అయితే, ఇటలీకి ట్రిస్టీ 'ఎ' ప్రాంతాన్ని ఇవ్వడం, ఆంగ్లో అమెరికన్ పైన్యాలను ఉపసంహరించడం ఇదంతా జరిగేప్పటికి కొంత కాలం పడుతుంది అన్నారు.

ఇటలీ పైఖరి

ప్రభుత్వం తాలూకు పత్రిక వివరణ

రోమ్ తమ విషయంలో ఇటలీ ప్రభుత్వం వైఖరిలోగూడా వచ్చిన పెద్దమార్పు ఏమీ కన్పించడంలేదు కాని నేడు పెల్లా ప్రభుత్వాన్ని గట్టిగా బలపరిచే పత్రికలు కొన్ని ట్రిస్టీలోను యుగోస్లావియాన్ లను వాడుకోవిస్తామని, కొద్దిగా పరిహర్తుల మార్పులకు, కొద్ది కొద్దిగా జనాభా పరిటాయింపులకు ఇటలీ యస్‌లు అంగీకరించ వచ్చునని వ్రాసింది

పెల్లా ప్రగల్భాలు

తాను చెప్పినట్లు పరిహర్తులనుంచి పైన్యాలు ఉపసంహరణకు యుగోస్లావియా అంగీకరించకపోతే, తాను ఇటలీ యుగోస్లావ్ పరిహర్తులో పైన్యాన్ని వుంచి రక్షణపర్యలు జరుపుతూ వుండే మాటే నిజమని ఇటలీ ప్రధాని పెల్లా నేడు తన మంత్రివర్గ సమావేశంలో ఉపన్యసించారు ఈ మంత్రివర్గంవారు ఆంగ్లో-అమెరికన్ ట్రిస్టీ 'ఎ' ప్రాంతాన్ని తమకు వెంటనే కట్టబెట్టాలని తీర్మానించారు.

పెల్లా-టిటోవిక్ సమావేశం

ట్రిస్టీ సమస్యనుగూర్చి చర్చించడానికిగాను ఇటలీ ప్రధాని, విదేశాంగమంత్రియయిన పెల్లాయున్ను యుగోస్లావియా విదేశాంగమంత్రియయిన టిటోవిక్తున్నూ, త్వరలో పారిస్‌లో కలుసుకోవచ్చునని ప్రెంచి రాజకీయ భిజ్ఞులు భావిస్తున్నారు. జీవర్ పెల్లా ఇచ్చట ఐరోపా రక్షణ సమావేశంలో పాల్గొనడానికి వస్తున్నారు.

ఉత్తర సుమాత్రాకు స్వపరిపాలన

ఇండోనీషియా ప్రధాని ప్రకటన

జకర్తా, అక్టోబరు 28 కిందటి నెల ఉత్తర సుమత్రా ద్వీపంలో అచేన్ ప్రాంతంలో స్వతంత్ర ఇస్లాంరాజ్యం స్థాపించటానికి తిరుగుబాటు జరిగింది ఇప్పుడు ఆప్రాంతానికి స్వపరిపాలన ఇవ్వాలని ఇండోనీషియా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ప్రధాని డా॥ అలీ శాస్త్రి వామిజయో నేడు పార్లమెంటులో వెల్లడించారు. అచేన్ అర్థిక పరిస్థితిని అభివృద్ధి చేయటానికి ముఖ్యంగా తులయా, సింగపూర్‌లతో వ్యాపారం ప్రోత్సహించటానికి చర్యలు తీసుకోబడతవని ఆయన తెలియ చేశారు.

తిరుగుబాటు అచేన్ భూస్వామిక వర్గాలకూ, ముస్లింమత సంప్రదాయులకూ ఏర్పడ్డ తగాదాకు ఫలితమనీ, అందులో ప్రజల తీవ్ర అసంతృప్తి కారణమనీ లభించకపోతేనే ప్రధాని శాస్త్రి వామిజయో తెలియ చేశారు.

రేపల్లె తాలూకాలో వరిపైరు నష్టం

రేపల్లె, అక్టోబరు 28; గత వారం రోజులనుంచి ఈ తాలూకాలోను, తెనాలి తాలూకాలోను కురిసిన వివరీత వర్షము వల్ల రేపల్లె మెయిన్ డ్రెయినుకు వరద వచ్చి డ్రెయినుకు ఇరుప్రక్కల నున్న ఈ తాలూకాలోని మమిడిపూడి, పల్లవట్ల, ఎలేటిపాలెం, నగరం, నుత్తవల్లి, యీదు వల్లి వగైరా గ్రామముల తాలూకు మునిగి అయిదు, ఆరు వందల యకరములలోని వరిపైరు నీటిలో మునిగి పైరుకు సప్తము కలిగినట్లు తెలియుచున్నది ఈ డ్రెయిను తెనాలి తాలూకాలోని ముడుగుపు తుతాలూకాలోని ముడుగుప

నోటీసు

రోగిణి మూవరము వాగస్తుడుగా వుండిన శ్రీ కొట్టూరు శ్రీరాములుచెట్టి 16 10 53న రిటైరు అయినారు కాబట్టి మా తరపున వారితో మెసరు గాని యిట్టి వ్యవహారములు జరుపగూడదని ప్రజలను హెచ్చరించడమైనది పొన్నూరు వెంకటరత్నం చెట్టి & కంపెని, 17 & 23, చిన్నతంబి మొదలి వీధి మద్రాసు - 1

ధ్విగుణీకృత వేగముతో జలుబులను ఉపశమింప జేయుడు!

పూర్వముకంటె ఇప్పుడు జలుబులను మీరు ఎక్కువ త్వరితముగా నివారింప వచ్చును మీ శరీరపు రొమ్ము మీదను గొంతు మీదను వీపు మీదను విక్స్ వేపోరబ్ రుదుంచు సమయమందు కొంచెము రుద్దుడు ఈ అద్భుత ఔషధము యాంత్రికములో ప్రత్యేకత గాంచినది కారణమేమనగా ఇది జలుబులను రెండు విధములుగా పనిచేసి నివారించును.

1. గుణపరచు దీనివెచ్చదనము రొమ్మునొప్పికి స్వస్థతనిచ్చును శక్తివంతముగా పనిచేయు విక్స్ వేపోరబ్ చర్మముద్వారా వ్యాపించి రొమ్ము వద్దకు మరల వెళ్లినప్పుడు ....

2 దీని సువాసన శ్వాసమార్గమును శుభ్రపరచును విక్స్ వేపోరబ్ యొక్క సువాసన జలుబులను మిక్కిలి శక్తివంతముగా పనిచేయును మీ శిశువు రాత్రిసమయమందు దీని వాసనను పీల్చుకొనును దీనివలన ముక్కులు బిగించుట తగ్గి, గొంతునొప్పి ఉపశమించును ఇది దగ్గును కూడా నివారించును తద్వారా మరునాటి ఉదయమునకే జలుబులో ఎక్కువ భాగము నయమగును.

కొంచెము రుద్దుడు

విక్స్ వేపోరబ్

"విక్స్" మరియు వేపోరబ్ ఇవి రిజిస్టర్ మార్కులు 320

CONTENDED BABY & HAPPY MOTHER

GRIPEND

The Infants Corrective

తుడ్డులు పైత్యవికారం వాత రోగం వగైరా బిడ్డల జబ్బులను వెంటనే తుడుచును.

WILFRED PEREIRA LTD

గనోక్వెల్

అన్నిసెగలను గంటలలోగుణము

ఈశ్వరవాళ్ళశిరోమణి

సంవత్సరముల అనుభవముగల

రెడ్ అండ్ కో...

పక్షమాదర్శంగనవులలు

కుమ్ము బట్టి 5/బ్రదర్ బ్రదర్స్

రెడ్ అండ్ కో

1 & only Sure Remedy DADRUBINAS for

SOLE MFGRS
DALMAMULL & OBINDRAM
CALCUTTA

స్టాకిస్టులు కావలెను

ఫ్రాన్స్, వీట్నామ్‌లకు భారత మధ్యవర్తిత్వం

వీట్నాం సోషలిస్టు నాయకుని సూచన

సైగాన్, అక్టోబరు 28 (ఫ్రాన్స్, వీట్నాం ప్రభుత్వాలకూ వీట్నామ్ జాయకుడు డా॥ హోచిమిన్‌కూ మధ్య ఇండియా మధ్యవర్తిత్వం నడిపి, యుద్ధ విరమణ జరిగేటట్లు చూడాలని వీట్నాం సోషలిస్టుపార్టీ కార్యదర్శి డా॥ ఫాం వాన్‌నోయ్ నేడిక్కడ సూచించారు ఇండోచైనాలో శాంతిని నెలకొల్పటానికి ఇది ఒక్కటే మార్గమని ఆయన సూచించారు.

ఫ్రాన్స్ వీట్నాంకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చి, ఇండోచైనా రాజ్యయూనియన్‌లో ఉండేట్లు చేయాలే కాని ఫ్రెంచి యూనియన్‌లో ఉండాలని కోరగూడదని ఆయన హెచ్చరిక చేశారు.

"వీట్నాంకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇస్తామని నిర్ణయిస్తే, ప్రత్యర్థులు యుద్ధవిరమణకు సంప్రదింపులు ప్రారంభించగలరు ఈ సంప్రదింపులను సామరస్య పరచగల దేశం ఇండియా ఒక్కటేనని నా నమ్మకం యుద్ధవిరమణ తదిదిన తరవాత పరోక్షజనాభిప్రాయ సేకరణ పద్ధతిలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిపి, ప్రజలకు నిజంగా ప్రాతినిధ్యం వహించగల జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పాలి ప్రస్తుత వీట్నాం ప్రభుత్వం కన్నా హో చి మిన్ ప్రభుత్వం ప్రజలకు ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తుందని వీట్నాం సోషలిస్టులు భావించటంలేదు" అని డా॥నోయ్ అన్నారు

ఫ్రెంచి యూనియన్‌లోనే ఉంటానని బావ్‌దాయ్

ఫ్రెంచి యూనియన్‌లో వీట్నాం ఉండకూడదని వీట్నాం చెప్పనల్ కాంగ్రెస్ తీర్మానించి 12 రోజులు కూడా కాకముందే వీట్నాం ప్రభుత్వాధిపతి బావ్‌దాయ్ యీ వేళ ప్రకటన చేస్తూ వీట్నాం ఫ్రెంచి యూనియన్‌లో నే ఉంటుందని తెలియ చేశారు. ఫ్రాన్సులో సంప్రదింపులు జరిపివచ్చిన ఈ 'రాజ్యాధిపతి' తొందరపడితే లాభించేదేమీ లేదని వీట్నాంప్రజలకు హెచ్చరిక చేశారు.

"వీట్నాం చెప్పనట్ కాంగ్రెస్ ఫ్రెంచి యూనియన్‌లో వీట్నాం వుండకూడదని తీర్మానించి నప్పుడు ఉభయదేశాలకూ సమాన ప్రతిపత్తి ఉండాలన్న అభిప్రాయంతో ఆ పని చేసింది తిరస్కారి ఆ తీర్మానాన్ని ఫ్రెంచి యూనియన్ "ప్రస్తుతంవున్న పద్ధతిలో" వీట్నాంకేకూడదనివివరించటజరిగింది వీట్నాంకు సమాన భాగాలో స్వాతంత్ర్యంఇవ్వటానికి ఫ్రాన్స్ సిద్ధంగావున్నది. ఈ సందర్భంలో ప్రజలంతా సమన్వయపరచాలని కోరుతున్నాను" అని ఆయన అన్నారు.

వాందిన్ రాష్ట్రం వీట్నామ్‌ల కైవసం

ఇండోచైనాలో ఎర్రజెండా ముఖ్యద్వారం దగ్గర వున్న వ్యూహస్థానం రెండు కీలు బోయ్న ప్రభుత్వంటాలాలు కైవసమయినట్లు వాతి ఫ్రెంచివేసలు ఆ స్థానాన్ని ఖాళీచేసివెళ్లినవని న్యూచైనా వార్తా సంస్థ నేడువెల్లడించింది హానోయ్‌కి ఆగ్నేయంగావున్న వాందిన్ రాష్ట్రం లో చాలభాగం ఇప్పుడు పూర్తిగా వీట్నామ్‌ల స్వాధీనంలో వున్నదని కూడా ఆ సంస్థ తెలియజేసింది

చైట్‌నామ్ సైనికబలం

పారిస్, అక్టోబరు 27: 1955 జాతికి తన దళానికి 5 లక్షలసేన వుంటుందని చైట్‌నామ్ రక్షణశాఖ మంత్రి పాన్-హా-క్వాట్ ఈ వేళ చెప్పినట్లు ఫ్రెంచివార్తాసంస్థం సైగన్ నుంచి వార్త పంపింది.

ఈ సంవత్సరాంతమున చైట్‌నామ్ జాతీయ సేనలో యుద్ధరంగంలో 1,60,000 మంది, రిజర్వులో 40,000 వుంటారు

ఈ సంవత్సరాంతంలో చైట్‌నామ్ 7 డివిజన్లు, 54 దళాలసేనవుంటుంది 1954 లో దీనిలో సగంకన్న డివిజను అధమపక్షం యింకా 54 దళాలు చేరు స్తారు.

రాష్ట్రపతి

భక్రా-నంగాల్ ప్రాజెక్టు సందర్శనం

నంగాల్, అక్టోబరు 27: భారత రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేడిక్కడికి ప్రత్యేక రైలులో విచ్చేశారు. పంజాబ్ గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు స్వాగతమిచ్చి, భక్రా-నంగాల్ ప్రాజెక్టుకు సంబంధించిన పాముని రాష్ట్రపతికి చూపించారు.

చాము కట్టే తోటనుంచి నదిని మరలించటానికి నిర్మించిన కైవర్షన్ సొరంగాలలో ఒకదానిలోనికి రాష్ట్రపతి వెళ్లి చూశారు. ఇండియాలో ఇంతపెద్ద కైవర్షన్ సొరంగాలు ఇంతవరకూ ఎక్కడా కట్టలేదు

రెడ్‌హిల్స్ నీటిమట్టం

మద్రాసు, అక్టోబరు 28: రెడ్‌హిల్స్ జలాశయపు నీటిమట్టం యీ వారం 42 55 అడుగులకు ఉన్నది పూర్తి మట్టం 45 95 అడుగులు. ఇంకా నీరు వస్తూనే వుంది.

ఆదోని నూలు మిల్లు కార్మికుల సత్యాగ్రహం

తమకోర్కెలు యజమాని నిరాకరించిన కారణంగా

ఆదోని, అక్టోబరు 27: ఆదోని కాటన్ స్పిన్నింగ్ మిల్ పనివారలు నిన్న టినుండి తాము 14రోజులక్రిందట తమ యజమాని కందజేసిన కోరికలు నిరాకరింపబడినందులకు, ఆయన ఇంటిముందు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు పోలీసులు నలుగురిని అరెస్టుచేసి వెంటనే విడుదల చేశారు ఆదోనిలో నే వుండు రాయలసీమ మిల్లుపనివారలకిచ్చే జీతాలు ఇవ్వమని, తమ మిల్లు ఆవరణలో ముడుగుదొడ్డి కట్టవలెనని, డిపార్ట్‌మెంటు కార్డు ఇవ్వాలని, పనికాలం నిర్ణయించుట జరుగవలెనని పనివారలు తమ యూనియన్ ద్వారా తెలుపుకొన్నారు సత్యాగ్రహం ప్రారంభించుటకు ముందు పట్టణ హిందూ మజ్దూర్ సభ కార్యాలయంనుంచి పనివారలంతా తమ హక్కులను చాటుమా గొప్ప పూరేగింపుతో పై మిలువరకు వెళ్లారు

మొన్న పాయింత్రం శ్రీ వి ఆర్. రెడ్డిగారి అధ్యక్షతన మునిసిపల్ పైకాలంలో సంయుక్త కార్మికుల బహిరంగసభ జరుపబడినది ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గసభ్యులు డాక్టర్ టి వి శ్రీనివాస శాస్త్రాచార్యగారు సత్యాగ్రహానికి పట్టణ ప్రజానీకం, తోడి కార్మికసంఘాలు అన్నివిధాల సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బళ్ళారి ఆంధ్రసమితి నాయకులు సూర్యనారాయణశర్మ, పలీ పాహెల్, ప్రహ్మయ్య గారలు, రాయలసీమ మిల్లు కార్మిక నాయకులు శ్రీ ఏ. యస్. రామన్న, పి మోహన్ గారు, ఆదోని మోటారు మజ్దూర్ సంఘసభ్యుడు జనాల్ అమీనుద్ జాకీ గారలు గూడి పుపన్యసిస్తూ తమ సహకారం సంపూర్ణముగ ఇవామని హామీ ఇచ్చారు. (స్వ. వి)

ప్రొద్దుటూరు కమీషన్ దారులపై ఫిర్యాదులు

అధికారుల దర్యాప్తు

ప్రొద్దుటూరు, అక్టోబరు 25 — చిత్తూరు మునిసిపాలిటీలో, స్థానిక సంస్థల రీజియనల్ ఇన్స్పెక్టరు శ్రీ గురివిరెడ్డిగారు స్థానిక మునిసిపల్ కమీషనరు శ్రీ కె శ్రీహరిరావు దాదారిగారిపై లోగా చేయబడిన ఫిర్యాదుల గురించి మొన్న ఇన్పెక్షనుచేశారు జరిపారు ఈ సందర్భములో మునిసిపల్ ఇంజనీర్ శ్రీ జాటూరు వెంకట సుబ్బయ్యగారు, ఇండియన్ ఎక్స్ ప్రెస్ విలేఖరి శ్రీ టి పద్మనాభిరావుగారు, మైలు పత్రిక విలేఖరి శ్రీ వి సత్యనారాయణగారు, మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు పి యర్రముని రెడ్డి, భాషా హుస్సేన్, షేక్ హుస్సేన్ సాహెబ్‌గార్లను విచారించారు.

ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలు సమావేశం వాయిదా

ప్రొద్దుటూరు, అక్టోబరు 27: చట్టప్రకారంగా పనిచేశేటందుకు 8 రోజుల ముందుగా ఎజెండాను అందజేయనికారణంగా నిన్న జరుగవలసిన కౌన్సిలు పురపాలకసంఘం చైర్మన్ శ్రీ అసం పంజీకరెడ్డిగారి అధ్యక్షతనున ప్రారంభమైన మునిసిపల్ కౌన్సిలు సమావేశం జరుగుటకు వీలులేదని, వాయిదా వేయాలని మునిసిపల్ కౌన్సిలరు శ్రీ పాడెం యర్రముని రెడ్డి గారు ఆక్షేపణ తెలిపారు వారి ఆక్షేపణను కోటుకు పెట్టగా ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. సమావేశం వాయిదా వేయబడింది. (స్వ వి.)

ఎగువసభ ఉంచాలని బొంబైకాంగ్రెస్ విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబర్ 27: రాష్ట్రశాసనసభల్లో ఎగువ సభలు ఉంచాలా అక్కర్లేదా అభిప్రాయం చెప్పాలని ఎ ఐ సి సి పంపిన ఆదేశంమీద బొంబాయిరాష్ట్ర కాంగ్రెస్ చేసు చర్చించి, ఎగువసభ ఉండాలనే తీర్మానించింది 81 మంది అనుకూలంగా, ఒకరు ప్రతికూలంగా వోటు చేశారు.

అయితే రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఎం ఎల్ ఏ లు మాత్రం ఇందులో వోటు చేయలేదు.

వరదబాధితులకు సోవియట్ సహాయం

భారతప్రధానికి 'చెక్' సమర్పణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 భారతదేశంలో వరదబాధితుల సహాయార్థం సోవియట్ రెడ్ క్రాస్, రెడ్ క్రిసెంట్ సంస్థలతరఫున 2,96,560 రూపాయల చెక్కును సోవియట్ రాయబారి పెన్నిజోవ్ నేడు భారత ప్రధాని నెహ్రూకు పంపిణీ చేసి వివరించారు వరదబాధితులకు సాయం ధూతి తెలియజేస్తూనూ ఆ సంస్థలు పంపిన లేఖనుకూడా అయన ప్రధానికి అందజేశారు.

2,96, 560 రూపాయలు 2,50,000 రూబుల్స్‌కు సమానం.

రాయలసీమ అభివృద్ధి సంఘ భవిష్యత్తు

త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, అక్టోబరు 28: రాయలసీమ అభివృద్ధి సంఘ భవిష్యత్తు గురించి అనగా జాతీయాలు పునర్నిర్మించాలి, దాని కార్యక్రమం యేవిధంగా పుండాలి అనే విషయం ప్రభుత్వాలలోపల పున్నట్లు త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదని తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్రం యేర్పడి నందున రాయలసీమ అభివృద్ధి సంఘానికి కొత్తగా ఒక అధ్యక్షుని నియమించవలసిన అవసరం యేర్పడినది. బళ్ళారి జిల్లాలోని 7 తాలూకాలు మైసూరులో కలిసినందున యీ అభివృద్ధి సంఘ పునర్నిర్మాణం అవసరమైనది ఇందుకు సంబంధించిన వివిధ సమస్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది ప్రస్తుతమున్న బోర్డు రద్దు చేసి యిప్పటికన్న ఎక్కువ అధికారాలు, అధికారాలు కల్పిస్తూ మరో అభివృద్ధి సంఘాన్ని నిర్మించాలనే ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు తెలుస్తున్నది

ఆంధ్రా సెక్రటేరియటు వుద్యోగుల సంఘం

ఆంధ్రా సెక్రటేరియటు వుద్యోగులు 24వ యిక్కడయిలో భక్తవత్సలంగారి అధ్యక్షతన సమావేశమై ఆంధ్రా సెక్రటేరియటు వుద్యోగుల సంఘాన్నేర్పాటు చేసుకున్నారు దిగువ వారలో కార్యవర్గం ఏర్పాటైనది అధ్యక్షులు శ్రీ వెంకట కృష్ణారావు, కార్యదర్శి వి రామస్వామి నాయుడు గారు కోశాధికారి-యస్ పి కాశాధికారి-మిగతా సభ్యులు శ్రీయుతులు, పి గోపాలరావు, యస్. కృష్ణన్, కె రామమూర్తి, ఆర్ సుబ్రహ్మణ్యం పి జగన్మోహనరావు జి వీరాస్వామి కె వీర్రాజు, పుటుంబరావు గార్లు (స్వ. వి)

నెల్లూరులో 10 వేల బస్తాల ధాన్యం నిల్వ

కొనే దిక్కులేక మురిగిపోతున్నవట

నెల్లూరు, అక్టోబరు 26: ఇక్కడ మిల్లులలో 10 వేల బస్తాలధాన్యం కొనే దిక్కులేక మురిగిపోతున్నట్లు తెలిసింది హెచ్చు ధర పెట్టి ప్రజలు కొనుక్కోలేక పోవడమే యిందుకు కారణము. ఈ ధాన్యం రెండు సంవత్సరాలుగా నిల్వ ఉన్నదని కొంతి పుచ్చిపోయినదని తెలిసింది.

ప్రస్తుతం బజారులో రేటు 0-12 0 రూ॥ వ అమ్ముడుతున్నారు

నరసాపురంలో కమ్యూనిస్టుల బహిరంగసభ

నరసాపురం, అక్టోబరు 25: పార్లమెంటు సభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడు ఆయినప్పటికీ సుందరయ్యగారు నన్ను యిచ్చటకువచ్చి నరదెబ్బతిన్న ప్రాంతాలు చూచారు పాయంకాలం స్థానిక కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన పబ్లిక్ బోర్డు ఆవరణలోని న్యాయవాదుల విశ్రాంతిభవనమందు సభ జరిగింది సభకు న్యాయవాదులు, పురప్రముఖులు వచ్చారు. శ్రీ పొదలక్ష్మి నరసింహంగారు సుందరయ్యగారిని సభికులకు పరిచయం చేశారు. సుందరయ్యగారు భూపాన్యమ్యవిధానాన్ని, రాజకీయ వాతావరణాన్ని వివరిస్తూ ఉపన్యసించారు రాత్రి ఎస్ ఎల్ నరసింహంగారి అధ్యక్షతన సభ జరిగింది

మహిళాసభ కార్యదర్శిని గౌరవార్థం పౌరసభ

రాజమండ్రి, అక్టోబరు 26: అఖిల భారత మహిళాసభ కార్యదర్శిని, శ్రీమతి వి. కామేశ్వరమ్మగారు నిన్న పాయంత్రం మైయిజలో (తమ కెవడా, అమెరికా పర్యటనముగించుకొని) విశాఖపట్టణమునుంచి ఇక్కడికి వచ్చారు రాజమండ్రి పేపరువద్ద రాజమహేంద్రవరం మహిళల ఘన స్వాగతమిచ్చారు ఆమె అంతర్జాతీయ మహిళాసభ (బరాంటో పట్టణమున జరిగినది) కు భారతప్రతినిధిగా వెళ్లియున్నారు.

పురపాలక భవనములో ఆమె గౌరవార్థం పౌరసభ జరిగింది ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలు, శ్రీమతి తెలికిచర్ల పద్మసుందరాదేవి అధ్యక్షత వహించారు. శ్రీమతి కామేశ్వరమ్మగారు మహిళాలోకముకు చేసిన సేవనుగ్గడిస్తూ శ్రీమతి అడ్డేపల్లి విశేషాంధ్రదేవి ప్రసంగించి, అధ్యక్షులనూ, శ్రీమతి కామేశ్వరమ్మగారినీ పూలమాలాలంకృతులు చేశారు

'అమెరికాలో జీవితము- మహిళల స్థానము' అను విషయముపై శ్రీమతి కామేశ్వరమ్మగారు సుదీర్ఘ సేపు చదివారు జనసమ్మర్దముతో తమకుయిచ్చిన గౌరవమునకు కృతజ్ఞత తెలియజేశారు

అమెరికాలో ప్రతిస్పర్థిలేని భక్తిగృహనిర్వహణలో ఎన్నో విధాల తోడ్పడుతుందనీ, ఆ దేశంలో ప్రజలు సుఖసుఖాయమైన జీవితాలు గడుపుతారనీ, వారిజీవితానికి త్యాగనిరతి ప్రశంసనీయమనీ శ్రీమతి కామేశ్వరమ్మగారన్నారు శ్రీమతి విశేషాంధ్ర దేవి వందనసమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్ర రాష్ట్రానికి కర్నూలే శాశ్వత రాజధాని

చిత్తూరు తాలూకా కాంగ్రెసు తీర్మానం

చిత్తూరు, అక్టోబరు 27: ఈ తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు మొన్న పాయంత్రం కాంగ్రెసు భవనములో తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. వెంకటముని రెడ్డి గారి యాజమాన్యమున సమావేశమై ఆంధ్రరాష్ట్ర మంత్రివర్గమును బలపరచుచు విశాలాంధ్ర ఏర్పడువరకు ఆంధ్రరాష్ట్రానికి కర్నూలు శాశ్వత రాజధానిగా చేయవలెనని ఆంధ్ర శాసనసభ్యులను కోరుతూ తీర్మానించారు కర్నూలు రాజధానికి యోగ్యం కాదను పత్రికల అభిప్రాయాన్ని ఖండించుతూ యింకొక తీర్మానం చేశారు తాలూకాలో కాంగ్రెసు సభ్యులను చేర్పించేనిమిత్తం గాఢంగా కృషి చేయుటకు నిశ్చయించారు.

చిత్తూరు తాలూకాలోని, జడీజలాల నివియోగముగూర్చి, చెరువులు కాలువల మరమ్మతులగురించి సమగ్రమగు బోగట్టాను తియారుచేసి నివేదికలను అందచేయుటకు, యీ క్రింది సభ్యులతో ఉపసంఘాన్ని ఎన్నుకొన్నారు ఎం ఆర్. గోవిందరెడ్డి, కె సుబ్బారెడ్డి, వి. తెప్పల రాయుడు గారలు. (స్వ వి.)

చిత్తూరుపట్టణ కాంగ్రెసు

చిత్తూరు, అక్టోబరు 27: ఈ పట్టణ కాంగ్రెసు కార్యవర్గసభ్యులు అధ్యక్షుడు శ్రీ కె జి పరమేశ్వరరావుగారి అధ్యక్షతన మొన్న పాయంత్రం సమావేశమై జిల్లాసంఘంవారి పద్ధతులకు మేరకు పట్టణంలో కాంగ్రెసుసభ్యులను చేర్పించుటకు తీవ్రంగా కృషి చెయ్యాలని తీర్మానించుకొన్నారు శ్రీ ప్రకాశంపంతులుగారు, ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పంజీకరెడ్డి గారు, ఆంధ్రప్రభుత్వ పాలనధ్యం వహించినందుకు జిల్లా వాసులైన శ్రీ తిమ్మారెడ్డిగారు మంత్రివర్గంలో చేరినందులకున్ను పంతొమ్మిది తేలు పుతూ తీర్మానించారు జిల్లాలో మంత్రులు పర్యటించునప్పుడు వారికార్యక్రమాన్ని అయా కాంగ్రెసుసంఘాలకు తెలిపేటట్లు కోరారు. చిత్తూరు గూలింస్పేటలోనుండు కట్టుకొల్వలూడిపోయి నీరు ప్రవహించుటకు వీలు లేనిస్థితిలో నుండుటచే కాలిలో నీళ్ళునిలిచి ప్రజారోగ్యమునకు చెడు పుగల్గును, కావున దీనిని నివారించుటకై తగు చర్య తీసుకొనుటకుగాను జిల్లాకలెక్టరును, ఆరోగ్యశాఖాధికారున్ను కోరుతూ తీర్మానించారు. (స్వ వి)

చిత్తూరు మున్సిపల్ పన్నుల బకాయిలు

చిత్తూరు, అక్టోబర్ 27: వైస్ ఛైర్మన్ శ్రీ ఎమ్ లోకనాథచారిగారి అధ్యక్షతన నిన్న పాయంత్రం జరిగిన పురపాలక సంఘ సమావేశంలో 2,39,780-1-0 రూపాయలు పన్ను బాకీలను వసూలు చేయుటకు వెంటనే తగు చర్య తీసుకోవలెనని, లోకల్ బోర్డుల ఇన్స్పెక్టరుగారు తమ ఇన్స్పెక్షన్ రిపోర్టులో చేసిన సూచనలపరించి పదవి పన్నులు బకాయిలు వసూలు చేయుటకుగాను 6 నెలల వరకు రెండవ గ్రేడు రెవిన్యూ ఆఫీసరు నొకరిని, బిల్లు కలెక్టర్లను ముగ్గురిని, ఒక బంట్రోతునున్ను ప్రత్యేక సిబ్బందిగా నియమించుటకు తీర్మానించారు కమిషనరు పెట్టిన 7-10-53 తేదీగల నోటు ప్రకారం యీ తీర్మానం చేయబడింది లోకల్ బోర్డుల ఇన్స్పెక్టరుగారు జూలైనెలలో చిత్తూరు మునిసిపల్ ఆఫీసు సందర్శించి పరిశీలించి నివేదిక ఆఫీసు కార్యనిర్వహణాంగ్రమంగా జరుగుటలేదని, తన నోట్సులో తెలిపిన ఆక్షేపణలకు కమిషనరుగారిచ్చిన సమాధానములు తృప్తికరంగా లేవని ఇంకను పరిశీలించవలసియున్నదనిన్ను, కావున ఈ విషయాన్ని యీ వారి సమావేశంలో చర్చకు వాయిదా వేయవలెనని శ్రీ విజయసింహారెడ్డిగారు చేసిన ప్రతిపాదన ఆంగీకరింపబడినది

కన్సర్వెన్సీ పనివాళ్ళు తమకు ఇండ్లు అద్దెలు అలవెన్సు ఇప్పించవలెనని, పెట్టుకొనిన మహజరును చర్చించి రూ. 8/-లు ఇచ్చునట్లు నిర్ణయించారు. (స్వ వి)

తూర్పు కృష్ణా జిల్లా ఎన్. జి. ఓ.ల కోర్కెలు

బందరు, అక్టోబరు 25: తూర్పు కృష్ణా ఎన్ జి ఓ సంఘసమావేశం మొన్న శ్రీ పల్లూరి సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన జరిగినది కార్యదర్శి నివేదిక చదివారు పిదప కేంద్ర వేతన నిర్ణయసంఘం సిఫారసులను అమలుజరపాలనీ, హయ్యర్ గ్రేడు పాలయిన టైపిస్టులకు ప్రమోషనులు ఇవ్వాలనీ, ఎన్ జి ఓ ల పిల్లలకు హైస్కూలు, కళాశాల తరగతులలో ప్రవేశ విద్యా సౌకర్యం కలిగించాలనీ, పెన్షనర్ తీసుకున్న, మరణించిన ఎన్ జి ఓ ల పిల్లలకు విద్యాసౌకర్యాలు కలిగించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

విజయవాడ పురపాలక సంఘ సమావేశం

ఆర్థిక పరిస్థితులనుగురించి చర్చ

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 27: విజయవాడ పురపాలకసంఘం ప్లానింగు ఉప సంఘ సమావేశం నేటి పాయంత్రం అధ్యక్షులవారు డాక్టరు కె నాగేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై పురపాలక సంఘానికి పెరుబడి ఖర్చులను గూర్చిన ఆర్థిక పరిస్థితిని చర్చించారు

1952-53 సంవత్సరంలో పన్నుల వసూలు రు 17 41 లక్షలకుగాను రు 15 28 లక్షలు మాత్రమే వసూలైనవని, రు 15 04 లక్షల ఖర్చుకు కేటాయిస్తే రు 14 01 లక్షలు మాత్రమే ఖర్చయిందని, కాబట్టి సవరించిన అంచనాలలో నూటికి 60 వంతులు మాత్రమే వసూలైందని, కమిషనరు పి యస్. వాసుదేవరావుగారు తెలియజేశారు 1953-54 సంవత్సరంలో ప్రస్తుతం రావలసిన బాకీలు దాదాపు రు 10 లక్షల వరకు వుంటుందని, కాని ఇందులో 5 లక్షల రూపాయల వరకు కోర్టులో కేసులలో నున్నందున, పన్నులు విధించుటలో లోపాలున్నందున వసూలు చేయుటకు వీలుపడక పోవచ్చని, బాకీల వసూలులో కొంత అభివృద్ధి కలగవలసిన పురపాలక సంఘం ఇదివరలో అకౌంటాంటినియామించినప్పటికీ ఈ సంవత్సరంలో తలపెట్టుటకు ఆర్థిక పరిస్థితి అడ్డం వస్తుందనిగూడ తెలియజేశారు

ఇంతకాలంగా బాకీల వసూలు విషయంలో అధికారులు అశ్రద్ధ చేశారని, ఈ విషయంలో పురపాలక సంఘం గూడ కొంత బాధ్యత వహించవలసి వుంటుందనిగూడ వారు చెప్పినట్లు తెలుస్తున్నది

ఆంధ్ర సంస్కృతి ఉత్సవాలు

అనంతపురం ఇంజనీరింగ్ కాలేజి కార్యక్రమం

అనంతపురం, అక్టోబర్ 26. సమర్పణ రు 25 వ తేది నుండి 9 వ తేది వరకు ఆంధ్ర సాంస్కృతికమహోత్సవములు జరుపనిశ్చయింపబడినది గౌరవనీయులైన ఆంధ్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ కె నాగేశ్వరరావుగారు ప్రారంభోత్సవము చేయుదురు. ఈ వుత్సవములో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, కవి యూరం వేంకటశేషశాస్త్రి, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, పిలలమర్రి వేంకట హనుమంతరావు, యస్ యన్ రామస్వామి, ధర్మవరం వేణుగోపాలాచార్లు గార్లు మొదలగువారు పాలొనుచున్నారు నాటక ప్రదర్శనములు, నాట్యప్రదర్శనములు హరికథ, బుర్రకథ మొదలగునవి ఏర్పాటు చేయబడినవి కార్యదర్శి సుబ్బరాయుడుగారు తెలుపుతున్నారు

వెనుకబడిన జాతులకు 7 లక్షల రూపాయల గ్రాంటు

ఈ యేడు ఆంధ్రరాష్ట్రానికి కేటాయింప బడుతుందట

శ్రీకాకుళం, అక్టోబరు 26: భారత యూనియన్ ప్రభుత్వ వెనుకబడ్డ జాతుల కమిషనరు శ్రీ శ్రీకాంత్‌గారు, తన పెర్సనల్ అసిస్టెంటు అహీర్, ఒరిస్సా రూరల్ వెల్ఫేర్ మంత్రి శ్రీ సాలాన్ బోహారమ్, లోకల్ సెల్ఫ్ డిప్యూటీమంత్రి, శ్రీ పంతకుమారదాస్, గంజాంజిల్లా పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ పి. వి మిశ్రోగారలతో కలసి నిన్నమధ్యాహ్నం యిక్కడికి వచ్చారు.

శ్రీ కాంత్‌గారు ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ పనిష్టి మద్రాసు రాష్ట్రానికి 9 లక్షలు రూపాయలు వెనుకబడిన జాతుల్యుద్ధరణకు యివ్వ నిర్ణయించబడిందనియు, ఆంధ్ర రాష్ట్రంలో 7 లక్షలకు పైచిలుకు ఏజన్సీ జనులున్నారనీ వారికి మద్రాసు రాష్ట్రంలో 3 లక్షలే యున్నారని చెప్పారు 7 లక్షల రూపాయలు ఆంధ్రరాష్ట్రానికి గ్రాంటుగా యీ సం॥రం యివ్వబడునని తెలియజేశారు

ఆంధ్ర రాష్ట్రావతరణం యింతలోనే జరిగిందనీ, 3 మాసాలక్రితం యిక్కడికి వచ్చినప్పటికీ ఆంధ్రరాష్ట్రం ఏర్పడలేదనీ, ఆంధ్రరాష్ట్రం ఏర్పడడం తమకు పంతొమ్మిదవ నాయకమని అన్నారు కమిషనరుగారు అభివృద్ధికి యిచ్చే యీ గ్రాంటుద్వారా కొందరు కాంట్రాక్టరని నియమించి పని చేయించడమన్నారు, ప్రజాసంఘాలు ఏర్పడి ఏజన్సీ ప్రాంతాలలో యీ వెనుకబడ్డజాతుల అభివృద్ధికి తగు పథకాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

శ్రీ కాంత్‌గారు నిన్న మధ్యాహ్నమే పాలూరు మీదుగా కోరాపుట్టికి వెళ్లారు. (స్వ వి)

ఊరేగింపుల బహిష్కరణ

ఉత్తర్వు పొడిగింపు

మద్రాసు, అక్టోబరు 28: కాంతి భద్రతల రక్షణార్థమై మద్రాసు పోలీసుచట్టం 41 వ సెక్షనుననుసరించి పైకి న్యాయ లేకుండా ఊరేగింపులు ప్రదర్శనలు ఎవ్వరుచేయరాదని మద్రాసు పోలీసు కమిషనరు 1950 ఏప్రిల్ 29 వ జారీచేసిన ఉత్తర్వు 1953 డిసెంబరు 31 వరకు పొడిగించబడ్డది.

రాష్ట్రవార్తలు

చేతి చదర్లు

గ్రామప్రజలు శ్రీ ఎ. వరదరాజగారి అధ్యక్షతన ఈ నెల 25 వ సమావేశమై పాట్టి శ్రీరాములుగారిపేర ఒక గ్రంథాలయం స్థాపించాలని తీర్మానించారు కార్యనిర్వాహక వర్గానికి అధ్యక్షులు శ్రీ జి వెంకయ్య, ఉపాధ్యక్షులు పి హెచ్ శేషారెడ్డి, కార్యదర్శి యస్ ఎ హుసేన్, కోశాధికారి పి ఆర్ వి సుబ్బయ్య గార్లు మరి 9 మంది సభ్యులు

భద్రాచలం

ఇక్కడ పోస్టాఫీసులో మనియార్డరు ఫారాలు 20 రోజులుగా దొరుకుటలేదు పోస్టల్ అధికారుల

ఈ శుక్రవారి పేరు సత్యనారాయణ, వయస్సు సుమారు 10 సంలు ఎత్తు 4' తురుదమొడ,భాయ తెలుపు(గోదుమరంగు) 25 9-58 శుక్రవారంనుండి కనుబడుట లేదు తులము మారువాడి బ్రాహ్మణులు తండ్రి మోహన్ లాల్ ఇతనిని దొంగర్ నుంచి యిచ్చటికి పెంపకానికి తీసికొని వచ్చితిమి కష్టవాడుదొరికిన వారఅడ్రసుకు సుక వచ్చినవారికి ప్రయాణ ఖర్చులు, 25/- బహుమానం యివ్వబడును నిలాల్ గోవర్ధన్, పొట్టు పడమర రోడ్డు, (పుల్లివీధి) విజయనగరం

PERRY DAVIS'

పెయిన్ కిల్లర్

అరుపు వరాపరి మీ ఎముకలనుండి తుత్పత్తియగు నొప్పిని పెయిన్ కిల్లర్ సుక్రమంగా నివారించిన అట్టి బాధలన్నిటిని పూర్తిగ పోగొట్టును

మరియు
జలుబు, దేదులు,
కడుపులోని
నొప్పి, నంజ్ల
నొప్పి మొదలగు
వాటికై

PERRY DAVIS'
PAINKILLER

ఒక బాటలు ఏ
మంచి దుకాణంలో
నైన కొనండి

దక్షిణ రైల్వే

బాడుగొని ఖాళీ అయిన గోడౌను తంతులు, టిన్నులు రాయపురం రైల్వే స్టాక్ డిపోవద్దకొనుటకు టెండర్లు

జాడుగొని ఖాళీ అయిన గోడౌను తంతులు, టిన్నులు రాయపురం రైల్వే స్టాక్ డిపోవద్ద, 1-12 1958 నుండి ప్రారంభమగు మూడు నెలలకాలములో గాని, తేదీ గ్రెయిన్ పొద్దు అర్థరాత్రివరకు గాని, యేది ముందు పూర్తి అయిన అంతవరకు, కొనుగోలుచేయుటకు సీలుచేసిన కవరులలో టెండర్లు కోరబడుచున్నవి ఈ టెండర్లు రాయపురం రైల్వే స్టాక్ డిపోవద్ద లభించు టెండరుఫారములపై పూర్తిచేసి కాళీలు చేయవలెను

2. ఖాళీ గోడౌను తంతులు, టిన్నులు రాయపురం రైల్వే స్టాక్ డిపోవద్ద కొనుటకు నిర్ణయించిన ఫారములో విడివిడిగా టెండర్లు కాళీలు చేసికొనవలెను. టెండరుఫారము ఖరీదు ఒకటి 1/- (ఒక్క రూపాయ మాత్రమే) డబ్బుతో రైల్వే మేనేజరు & కాషియర్ కు చెల్లించవలెను.

3. టెండర్లు పంపదలచిన వారు, తమ టెండర్లను నిర్ణీత ఫారములో పంపవలెను. ఫారము ఖరీదు డబ్బు కాను 3, స్టాక్ బొను, దక్షిణ రైల్వే, మేనేజరు & కాషియర్ కు చెలించి, పొందిన అప్లికేషన్ రశీదు కాళీలు దాని అప్లికేషనుంచి మరకలు, నిబంధనలతో పాటు టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనరాదు దాని ఖరీదు వాపసు చేయబడదు

4. నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు కాళీలు చేయుట, టెండర్లు గమనింత అనుటకు ముఖ్యావసరము రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు ప్రోఫార్మాదినుక పంతికంగాను అప్లికేషనుండి ఉచితంగా పొందవచ్చును

పన్ను నిలిపివేయగిన అదాయము లేక, అందువల్ల పన్ను చెలుబడిన సర్టిఫికేటు నిర్ణయించిన ప్రోఫార్మాలో పంపలేని టెండరుదార్లు ఆ విధముగా ఒక ప్రమాణ మూలకమైన అఫిడవిటును, దాని యథార్థతను గురించి ఆయా ఇనాకంటాక్టు అఫిడవిటు చేసి గూడ పంతికం చేయించి, కాళీలు చేయుటకు వీలు.

5. పూర్తి చేయబడిన టెండర్లు కాళీలు చేయుటకు ఆఖరు తేది 17 11-1958 న 8 గంటలు

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ పాపు
కంట్రోలరు ఆఫ్ రైల్ స్టోర్స్ పాపు అఫీసు, మద్రాసు బీచ్ స్టేషన్ విశాఖపట్నం, మద్రాసు-1 26-10-1958.

పాక్ రాజ్యాంగంపై పరిషత్తులో చర్చ

స్త్రీలకు ప్రత్యేకస్థానాలు వుండే సూచన

కరాచీ, అక్టోబరు 27: పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు నేడు రాజ్యాంగ మూలసూత్రాల కమిటీ ప్రతిపాదనల మీద క్లాజువారీ చర్చను ప్రారంభించింది

ఈ మూలసూత్రాల కమిటి పాకిస్తాన్ ఫెడరల్ వ్యవస్థగా వుండాలనీ, అల్ప సంఖ్యాకులకు వారిమతాలను అనుసరించి, సంస్కృతి అభివృద్ధి చేసుకునే అవకాశం వుండాలనీ సూచించింది

స్త్రీలకు ప్రత్యేకస్థానాలను శాసన సభలో ఏర్పాటు చేయాలని రాజ్యాంగ పరిషత్ ముస్లింలీగ్ పార్టీ నేడు సూత్రప్రాయంగా అంగీకరించింది మూలసూత్రాల కమిటీ ప్రత్యేకస్థానాలను సూచించడంపుకు అనేక విమర్శలకు గురి అయింది

ఉత్తర బర్మాలో చైనా గెరిల్లాల పంచలనం

రంగూన్, అక్టోబరు 26 చెబ్నా పెరిం ప్రాంతంలో కొమింటాంగ్ గెరిల్లాలు, కత్తులు కలిసి దండయాత్రకు పన్నాహాలు చేస్తుండగా మరోక పక్కన ఉత్తర బర్మాలో నిలాసిడో ప్రాంతంలో కూడా వారి పంచలనం చాలా ఎక్కువయినట్లు వార్తలు వస్తున్నవి

బర్మా ప్రభుత్వ సేవలు సిటాంగ్ నదీ ప్రాంతంలోని కమ్యూనిస్టు విప్లవకారుల కేంద్రం పూర్వి ఆక్రమించుకున్నట్లు తెలుస్తున్నది. ఇక్కడ పోరాటంలో కమ్యూనిస్టులతో ఎదుర్కొన్న కత్తులు కూడా పోల్గొన్నారు. మధ్య బర్మా ప్రాంతంలో కూడా ప్రభుత్వ సేవలు అనేక గ్రామాలకు విముక్తి కలిగించినవని తెలుస్తున్నది ప్రభుత్వ సేవల దాడిని నిలబరించే నిమిత్తం కమ్యూనిస్టు దళకుడు థాన్‌టన్ తిమ విప్లవ సేవల సర్వ సేనాని బాధ్యతను వహించాడట

కోతినిచంపబోయి మనిషిని చంపిన సంఘటన

కర్నూలు, అక్టోబరు 26 పంట్యాలకు దగ్గరలోవున్న పత్తికొల్లి గ్రామంలోని పత్తిగింజల ఫ్యాక్టరీ పనిమీదుగా ఒక కోతిని చంపడానికి బాణం చేయబడిన తుపాకినుండు సరి తప్పి పోయి 85 సం॥ వయస్సుగల ఒక గ్రామస్థునికి తగిలింది. దెబ్బతగిలిన గ్రామస్థుని పేరు లక్ష్మయ్య పేరు తెలగ కాయలు నేల మీద ఆరబోస్తుండగా ఆయనకు తగుండు తిరుగుగా ఆయనకు ఇక్కడి హెడ్ క్వార్టర్సు ఆసుపత్రికి తీసుకువచ్చారు కాని ఆయన మరణించాడు తుపాకిదారుగారిపై పోలీసువారు ఒక రిని అరెస్టు చేసి ప్రమాదకరమైన గాయం కలగించిన నేరానికి ఆయన మీద కేసు రిజిస్టరుచేశారు.

చేనేతపారు నిర్మాణయుక్తంగా ఆందోళన జరపాలి

చీరాల, అక్టోబరు 26 : అఖిల యాత్రికులు, సత్యాగ్రహులు ద్వారా చేనేత సమస్యలు పరిష్కారం కావనీ సభిలు, రాయబారాలు, విజ్ఞప్తులు ద్వారా చేనేత పారిశ్రామికులు తమ యిబ్బందులు తీరేటట్లు చూచుకోవాలనీ, ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కోటయ్యగారు ప్రకటిస్తున్నారు

ప్రభుత్వం యింతవరకు చేనేత పరిశ్రమ రక్షణకై చేసిన కృషిని, యేర్పాటుకు వారు తమ ప్రకటనలో వివరించారు వివిధ వృత్తులలో చేతిపనులకు పోటీగా యంత్రాలు పనున్నట్లే చేతితకు కూడా మిల్లులు పోటీగా వచ్చాయనీ, యిది పారిశ్రామిక యుగమనీ, మనకేం కూడా యీ విషయంలో పురోగమించాలన్న పంగతి తురుక రాదనీ కూడ పేర్కొన్నారు.

కోడూరు లీలావతి దేవిగారికి సన్మానము

బందరు, అక్టోబరు 26 : శ్రీ లక్ష్మీ నృసింహ పోషయాజి వైశ్య పరూజనులు నిన్నటి ఉదయమున జరిగిన సభిలో ఉభయభాషా ప్రవీణ శ్రీమతి కోడూరి లీలావతి దేవిగారికి సమాజము తరుపున బట్టబద్రక సంఘం తరుపున కంటేటి వెంకటరత్నంగారు సన్మానపత్రములు సమర్పించి సమాజము తరుపున పట్టుదుస్తులు బహూకరించారు కృతజ్ఞతాపూర్వకంగా శాస్త్రము గురించి శ్రీమతి లీలావతి దేవిగారు, సంఘాభివృద్ధి గురించి తెలిపారు

...ంగ్స్ అందరు ...ఎగ్జిక్యూటివ్ టీము ... కేసి అందరు ఔటు ... రెండవ యిన్నింగులో ...టీము 80 పరుగులు చేసి ...గా ఔటయినారు ఆట డ్రా అయినది (స్వ వి)

రేడియో

శనివారం, అక్టోబర్ 31

విజయవాడ

ఉ॥ 6 55 స్వాగతం, 7.0 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె, 8-0 ఆంగ్లమున వా॥

మ॥ 1-0 మద్రాసు (బి) వరె, 1-30 మద్రాసు (ఎ) వరె, 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4-0 వరాల వాణి

సా॥ 5-30 కె రంగస్వామి 6 ఉభయకుశలోపరి, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6 20 పరిశోధనలు : పరయోలిన్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కల్పలతశ్రోతలకోరిన పాటలు (రి), 8 0 కె రంగస్వామి, 8-30 తమిళ వెంకటరమణ మ్మ, 9 0 ఆంగ్లమున వా॥ 9 15 వేణువు పై రాగమాలిక 9-30 నేషనల్ ప్రోగ్రాం : శాస్త్రీయ సంగీతం : సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, (ఢిల్లీనుంచి రిలే).

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం, 7 వాద్య సమ్మేళనం, 7 15 తెలుగు వా॥, 7 30 యస్ ఆర్ జానకి రాముని (గాత్రం), 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 మహిళాసంటలి, 1-30 గీత మంజరి (రి), 1-40 హిందీలో వా॥, 1-50 గానమంజరి (రి), 2 తమిళమున వా॥, 2-10 మద్రాసు (బి) వరె 2-15 కె చంద్ర, 2-45 గానమంజరి (రి), 4 మద్రాసు (బి) వరె

సా॥ 5-30 మీనా జి కృష్ణవీణ, 6 ఆంగ్లమున వా॥, స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వా॥ (ఆంగ్లం), 6-15 సరస్వతీ బలరామన్ (గాత్రం), 7 బండిగ చరిత్ర కీర్తనలు, 7-15 తమిళమున వా॥, 7-30 మళ్లీ అరిపు వర్షిణి, (తమిళ ప్రసంగం), 7-45 జంగ్రిన మేళకళం, 8 సంధ్యాగానం (రి), 8 15 ఎ యస్ వెంకట్నారాయణ పరయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 కుష్టు వ్యాధి చికిత్స పై ఫోన్ (ఆంగ్ల ప్రసంగం). 9 30 జానమ్మ బేండ్, కె వి జానకి 10 పాశ్చాత్య సంగీతం రిమద్రాసు (బి)

ఉ॥ 6.55 మద్రాసు (ఎ) వరె 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానం రి 7-30 బాలానందం 8 మద్రాసు (ఎ) వరె

మ॥ 1 ఎస్ వి సుందరం 1-30 ఆంగమున వా॥ 1 40 గీతమాలిక (రి) 1 50 తెలుగున వా॥ 2 వీణ, నిలయ విద్వాంసుడు. 2-15 పిల్లల కార్యక్రమం (తమిళం) 4 పిల్లల కార్యక్రమం (ఆంగ్లం) 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-15 నాదస్వరం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం, ఎరువు కనులాలు (యాపకం) 7-30 సాంఘిక పరిజ్ఞానము గ్రంథాలయము (ప్రసంగం) 7-45 మద్రాసు (ఎ) వరె 9-30 ఢిల్లీనుండి రిలే శాస్త్రీయసంగీతం, సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ (గాత్రం)

హైదరాబాదు

ఉ॥ 6-55 ప్రభాతగీత 7 తెలుగున వా॥ 7-15 శాస్త్రీయసంగీతం 7-45 మహేశ్వరరావు గీత్ భజన్ 8 ఆంగ్లమున వా॥ —15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాదు శంకరరావ్ భజన్ 8-45 మహేశ్వరరావ్ గీత్.

మ॥ 18-30 రాగ్ మూలా (రి)12 50 మరాఠీలో వా॥ 1 భజనగీత్ 1-15 ఉపద్రష్ట కృష్ణమూర్తి పరయోలిన్ 1 30 గీతమాల (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 ఎస్ పద్మ, ఎస్ గాజులమూరి (జంటగాత్రములు) 6 కన్నడ కార్యక్రమం 6-30 పి. జయలక్ష్మి దేవి (రి) 6 40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ 7 45 కన్నడమున వా॥ 8 అటవికజంతువుల పరిరక్షణ (ఆంగ్ల ప్రసంగం) 8-15 హైదరాబాదు శంకరరావ్ భజన్ 8-30 రసధారా 9 ఆంగ్లమున వా॥ 9 15 ఉర్దూలో వా॥ 9 30 శాస్త్రీయసంగీతం సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్.

మదరాసు యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

మదరాసు యూనివర్సిటీ డి జి ఓ. డి యల్ ఓ యల్ యల్ బి యల్ పరీక్ష ఫలితాలు 31 వ తేదీ శనివారం మధ్యాహ్నం 2గం యూనివర్సిటీ భవనములోను ఆరోజు పత్రికలలోను ప్రకటింపబడగలవు.

ఐస్ కంటూర్సు సర్కిల్స్ ఏర్పాటు

కేంద్ర ఆర్థిక డిప్యూటీ మంత్రి వివరణ

బెంగుళూరు, అక్టోబర్ 27: ధారవ సూత్రి ప్రాతిపదికమీద డా, పరిపాలనా సౌలభ్య, వాణిజ్య పరాల అనుకూలతల దృష్ట్యా నే ఐస్ కంటూర్సు సర్కిల్సు నిర్మాణం జరిగిందని కేంద్ర ఆర్థిక డిప్యూటీ మంత్రి మణిలాల్ షా ఇవాళ యిక్కడ తెలియజేశారు

మైసూరు వాణిజ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి మైసూరులో చేరిన ఎడు తాలూకాలనుకూడా మైసూరు ఐస్ కంటూర్సు సర్కిల్ లో చేర్చాలని చేసిన విజ్ఞప్తికి సమాధానంగా శ్రీ మణిలాల్ షా ఇప్పట్లో ఏమీ చేయదలచుకోలేదనీ, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆ ప్రాంతాలను మైసూరులో కలపవలసిన అవసరం ఏర్పడినపుడు, తాము పరిశీలించగలమన్నారు

దేశ వ్యాప్తంగా ప్రస్తుతం వదిలేసిన ఐస్ కంటూర్సు సర్కిల్సు ఉన్నవనీ, ఏ ఒక్కటీకూడా భాషాధారిత సూత్రి ప్రాతిపదికమీద నిర్మాణం కాలేదనీ స్పష్టపరిచారు.

ఆంధ్ర హరిజన సంఘం

అలందూరు ఆంధ్ర హరిజన సంఘం యాజమాన్యమున రేపు 30 వ తేదీ హరిజన దినము పైదాపేట రెటిక్రోటలో జరుపబడు నుంది మద్రాసు ప్రభుత్వ హరిజనాభ్యుదయ మంత్రి శ్రీ పి వి వి స్వామి గౌండర్ గారు అధ్యక్షులు వహిస్తారు శ్రీ వి లక్ష్మీనారాయణగారు ప్రసంగిస్తారు

నీం టూత్ పేస్టు

ఉత్కృష్టత! ఒక అమెరికన్ అంతర్జాతీయ వైద్యుడు అంగీకరించెను

అది అదర్శమైన టూత్ పేస్టు దీనిలో వేపు ప్రధాన గుణము ఉన్నదనీ ఆరోగ్య పాదనములకు పయోగించు తదితర ద్రవ్యములు ఉపయోగించి యున్నది

ఏప్రిల్ 13, 1953

అయ్యా ఇక్కడి మార్కెటులో ఎన్నోరకాల పంచదగా టూత్ పేస్టుకు అంతదూరం ఇండియాకు ప్రాయడం పోస్టాపుదమే ఐన అది శమకు తగిన పలమేయని దంతవైద్యులు అంగీకరించారు ... మీ విశ్వాస పాత్రుడు

Ira A. W. Hunter
3801 Wallingford Ave
Seattle 3, Washington, U S A.

క్రమం తప్పకుండ వాడితే చిగుళ్ల వ్యాధులు రాకుండా గమనమును పోలి దుర్వాసన పోగొట్టి మంచి సువాసన కలిగించుచుంది.

Neem TOOTH PASTE

కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29

మద్రాసు ఆఫీసు:-5/149, ద్రావిడ్. మద్రాసు-1.



HVM 203-X52 TL

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 1, Thambu Chetty St., Madras.